



# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త



గురువారం 19, జూన్ 2025 16 పేజీలు




2వ పేజీలో...

## నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క

1912కు ఫోన్ చేస్తే విద్యుత్ సమస్య పరిష్కారం

20 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు

## మావోయిస్టులకు మరో బిగ్ షాక్

మారేడుమిల్లి అటవి ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ 2లో..



16వ పేజీలో...

## నేనంటే లెక్కలేదా..

పిలవని పేరంటానికి నేనెందుకు వస్తా...!

మంత్రి వాకిటి ఆగ్రహం

ఖమ్మంలో ఉండి సమీక్షకు డుమ్మా

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త









# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు



### డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, జూన్ 18, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా చాలా కీలకమని, మన దగ్గర నిరంతరాయ విద్యుత్ సరఫరా అన్ని వర్గాలకు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, సాంకేతిక సమస్యలు, వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు మరమ్మత్తు పనులు చేసే సమయంలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తప్పని సరిగా భద్రతా చర్యలు పాటించాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మేన్ నుంచి సీఎండి వరకు కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని అన్నారు. కే.టి.పి.ఎస్. స్టేజి 7 వరకు, హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మొత్తం గత ఉమ్మడి



రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన విద్యుత్ పాలసీ తీసుకొని వచ్చామని తెలిపారు. 2023 లో 15 వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడిందని, 2025 మార్చి లో ఇది 17 వేల 162 మెగా వాట్లకు చేరుకున్నప్పటికీ ఎక్కడ విద్యుత్ కోతలు కాకుండా చూసుకున్నామని అన్నారు. 202930 నాటికి 26 వేల మెగా వాట్ల, 203435 నాటికి 33 వేల 773 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడుతుందని అంచనాతో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, లక్ష కోట్ల రూపాయల వరకు ఇప్పటికే సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నామని అన్నారు. బ్యాటరీ స్టోరేజ్ వంటి నూతన విద్యుత్ ఉత్పత్తి రంగాలను కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 11 వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రజా ప్రభుత్వం 2293 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లించిందని అన్నారు. ప్రతి సంవత్సరం అన్ని వర్గాలు కలిపి దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. 1912 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే విద్యుత్ అంబులెన్స్ వచ్చి మరమ్మత్తు పనులు పూర్తి చేస్తుందని, అంబులెన్స్ లో అవసరమైన సామాగ్రి, ఇంజనీర్, ట్రాన్స్ఫర్మర్ అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆర్టిసి కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయల బీమా వస్తుందని, విద్యుత్ శాఖలో కూడా ఈ పథకం అమలు అవుతుందని, మిగిలిన శాఖలలోని ఉద్యోగులకు కూడా ఇది అమలు చేయాలని అన్నారు.టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన వరదల సమయంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో 30 కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందని, విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేసి వారం రోజులలో ప్రతి గ్రామంలో విద్యుత్ సరఫరా పునర్వ్యవస్థీకరించారని తెలిపారు. ఓవర్ లోడింగ్ సమస్య ఉన్న దగ్గర నూతన లైన్స్, ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేసుకున్నామని, వేసవి కాలంలో అత్యధికంగా డిమాండ్ వచ్చినప్పటికీ ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేసుకున్నామని అన్నారు. 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ అంబులెన్స్ దోహదపడతాయని, ప్రతి అంబులెన్స్ లో సిబ్బందితో పాటు అడ్వాన్సు టూల్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు. విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద భీమా అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ప్రతి సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్ కిట్లను విద్యుత్ సిబ్బందికి మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో బిగ్ షాక్

### బంద్ నేపథ్యంలో అలజడి

### మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్

### కేంద్రకమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతి

### అగ్రనేత చలపతి భార్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యురాలు అరుణ

### మరో దళ సభ్యురాలు అంజు

**చర్ల ,జూన్ 18,( ప్రభాతవార్త )**

ఆపరేషన్ కగార్‌ని తక్షణమే నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని దేశవ్యాప్తంగా ఒక వైపు నిరసనలు వెల్లువెత్తుతున్న క్రమంలో మరో వైపు ఎన్ కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టులు ఈ నెల 20న ఆంధ్ర తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులకు మరో బిక్ షాక్ తగిలింది.ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మారేడుమిల్లి మండలంలోని కింటుకూరు అటవి ప్రాంతంలో భుదవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఆలియాస్ గణేష్ ఉదయ్ (బిరుసు ) స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు (ఏఓబి ) సభ్యురాలు కేంద్రకమిటీ కమిటి సభ్యుడు చలపతి భార్య వెంకట లక్ష్మీ మ్రి చైతన్య ఆలియాస్ అరుణ(రూపే )తో పాటు మరో దళ సభ్యురాలు అంజు లు మృతిచెందారు.మారేడుమిల్లి అటవిప్రాంతంలోని కొండ మెదలు చింతకూరు కొయ్యలగూడెం అటవి ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం తో రంపచోడవరం పోలీసులు గ్రేహండ్స్ బలగాలు సంయుక్తంగా కూబింగ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఇద్దరు అగ్రనేతలతోపాటు మరో దళ సభ్యురాలు మృతిచెందారు.ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో మూడు తి 47 రైఫిల్స్ తోపాటు మందుగుండి సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది..మృతదేహాలను రంపచోడవరం వైద్యశాలకు తరలించనున్నారు..





గాజర్ల రవి..శాంతి చర్చల్లో కీలక నేత

గాజర్ల రవి ఆలియాస్ గణేష్ స్వస్థలం భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామం ఆయనపై 25 లక్షల రూపాయల రివార్డు ఉంది.నాలుగు దశాబ్దాలుగా మావోయిస్టు ఉద్యమంలో ఉండి అంచెలంచెలుగా ఎదిగి కేంద్రకమిటీ సభ్యుడిగా ఏఓబి కమిటి సభ్యుడిగా పనిచేస్తున్నారు.వైస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత 2004 అక్టోబర్ నెలలో జరిగిన శాంతిచర్చల్లో రవి కీలకపాత్ర పోషించారు.గణేష్ సోదరులు అశోక్ సారయ్యలు మావోయిస్టు ఉద్యమంలో పనిచేసారు.సారయ్య గతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందగా ఆశోక్ పోలీసులకు లొంగిపోయాడు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక సభ్యుడుగా పనిచేస్తున్నట్లు తెలిసింది.గాజర్ల రవి ఆలియాస్ గణేష్ మృతిచెందడం మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది..

ముగిసిన అరుణ శకం..

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి భార్య అరుణ.ఈమెది విశాఖ జిల్లా పెందుర్తి మండలం కరకవాణిపాలెం గ్రామానికి చెందినది.అరుణ తల్లి మావి గతజలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందింది.నాలుగు దశాబ్దాల ఉద్యమంలో అనేక ఎన్ కౌంటర్లలో పాల్గొన్నది.తిరుపతి అలిపిరి ఘాట్ రోడ్డులో అప్పటి ఇప్పటి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై జరిగిన దాడి ఘటనలో విశాఖ జిల్లా మాజీ ఎంఎల్ ఏ కొలారి సర్వేశ్వరరావు పాటు మరో ఎంఎల్ ఏ హత్య ఘటనలతోపాటు అనేక ఎన్ కౌంటర్లలో ఈమె ప్రమేయం ఉన్నట్లు చెబుతారు.మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలి ఏవోబి కమిటీ మెంబర్ ప్రస్తుతం పనిచేస్తుంది. అరుణ భర్త మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఒరిస్సా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి ఆలియాస్ చలపతి జనవరి 20న చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందాడు.భర్త మృతిచెందిన ఐదునెలలకే అరుణ మారేడుమిల్లి అటవీప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ మృతిచెందడం గమనార్హం..

# నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు

- 12 లక్షలపైగా విలువ చేసే విత్తనాలు స్వాధీనం

- సీఐ ఇంద్రసేనారెడ్డి





చంద్రుగొండ ప్రభాతవార్త :

చంద్రుగొండ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా మిర్చి ,పత్తి విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వివరాలు సీఐ ఇంద్రసేనారెడ్డి వెల్లడించారు సుజాతనగర్ మండలానికి చెందిన ఓ డీలర్ అక్కడ అనుమతి పొందిన పత్తి మిర్చి విత్తనాలను చంద్రుగొండ మండలం బెండల పాడు గ్రామంలో రైతులకు సోమవారం విక్రయిస్తున్నట్లు స్థానిక అగ్రికల్చర్ ఏవో కు నమ్మదగిన సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకొని విత్తనాలతో పాటు విత్తనాలు విక్రయిస్తున్న వ్యక్తులను పోలీసులకు అప్పజెప్పడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులకు సుజాతనగర్ మండలం లో హేమంత్ సీడ్స్ షాప్ యజమాని భుక్య శివ నాయక్, బానోత్ సాయి దుర్గ ప్రసాద్ భుక్య యోగినంద కారం అన్వేష్ గుర్తించి వారి వద్దనుండి కాటన్ 105 ప్యాకెట్లు మిర్చి 10 25 ప్యాకెట్లు గాను మొత్తం 12 లక్షల రూపాయల పైగా విలువచేసే విత్తనాలను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు వీరిపై శాఖా పరమైన కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలోని స్థానిక ఎస్సై శివరామకృష్ణ తో పాటు వారు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రాణులను వేటాడేందుకు ప్రయత్నించిన వేటగాళ్లు రిమాండ్



ములకలపల్లి జూన్ 18 ప్రభాతవార్త :

అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని భద్రాచలం కోర్టుకు రిమాండ్ చేసినట్లు అటవీ రేంజర్ రవికిరణ్ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని కుమ్మరిగూడెం, నందిపాడు కుమ్మరిపాడు గ్రామాలకు చెందిన కుంజా విష్ణు, కుర్సం రామకృష్ణ, పద్దం సీతారాములు అడవి ప్రాంతంలో వన్యప్రాణాలను వేటాడేందుకు నాటు తుపాకీ తో వెళ్లారు. అందిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నాటు తుపాకీ స్వాధీనం చేసుకుని భద్రాచలం సబ్ జైలుకు రిమాండ్ కు తరలించారు. వీరికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు రేంజర్ తెలిపారు. మరో వ్యక్తి పదం వినోద్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, మెటీరియల్ పంపిణీ

- విద్యార్థులకు అందజేసిన ఎస్ఐ రాజ్ కుమార్



పినపాక ప్రభాతవార్త, జూన్ 18:

మండల పరిధిలోని తోగ్గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాతృ అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నోటు పుస్తకాలు,మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇ బయ్యారం ఎస్సై రాజకుమార్ పాల్గొని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఎస్సై రాజ్ కుమార్ నోట్ బుక్స్, మెటీరియల్ పంపిణీ చేశారు.అనంతరం ఎస్ఐ రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అందుకునేందుకు వారి తల్లితండ్రులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటారని , వారి కోసం మాతృ అభయ ఫౌండేషన్ నిర్వాహకులు ముందుకొచ్చి పాఠశాలల ప్రారంభ దశలోనే నోట్ బుక్స్, ఇతర సామాగ్రిని అందించడం అభినందనీయమని ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలతో పేదలకు సేవలందించాలని కోరారు.కార్యక్రమం లో మాతృ అభయ ఫౌండేషన్ నిర్వాహకులు రామటెంకి రమేష్, ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్చార్జి చిట్టిమల్ల సతీష్ చారి,సురేష్, పూనెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో బీజేపీ నేత మృతిపట్ల హర్యానా గవర్నర్ దిగ్భ్రాంతి



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ జిల్లా స్థాయి నాయకుడు భద్రాచలంకు చెందిన మారెమళ్ల సుబ్బారావు ఉదయం అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చరవాణి ద్వారా సుబ్బారావు కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మారెమల్ల సుబ్బారావు జనసంఘ్ కాలం నుండి సిద్ధాంత నిబద్ధతతో పనిచేసిన నిబద్ధతగల నాయకుడి అని, అత్యవసర సమయంలో జైలు జీవితం గడిపి, పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, ఆయన మరణ వార్త నన్నెంతో కలిచివేసింది అని దత్తాత్రేయ పేర్కొన్నారు.వారి సేవలు నిస్వార్థమైనవే కాక, స్ఫూర్తిదాయకమైనవిగా కొనసాగుతాయని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా భద్రాచలం ప్రాంత ప్రజలకు ఇది తీరని లోటు అని, పార్టీలో నా చిన్నతనంలో నుంచే ఆయనతో ఉన్న సాన్నిహిత్యం, మార్గదర్శనం నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని గవర్నర్ గుర్తుచేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా సుబ్బారావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, బీజేపీ సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, పీసీ కేశవ్, చెల్లుబోయిన వెంకన్న, బోడ సత్యనారాయణ, పాండురంగాచారి, బూర్గంపాడు మండల అధ్యక్షులు సాయి శ్రీనివాస్, పాల్వంచ గిరిజన మోర్చా నాయకులు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు భద్రాచల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్ అధ్యక్షత వహించగా ఏ.జె. రమేష్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగులకు కార్మికులకు కనీస భద్రత ఉండదని, కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సిఐటియు పట్టణ అధ్యక్షుడు కే బ్రహ్మచారి, జిల్లా కోశాధికారి జి. పద్మ, సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో పి.సంతోష్ కుమార్, ఎన్.నాగరాజు, ఎస్.అజయ్ కుమార్, డి.రామకృష్ణ, కే.ప్రతాప్, చంటి, ఎన్.వెంకటలక్ష్మి, పి. శివమ్మ, యు.రమా, ఎన్.సంతోష్, పి.బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# యువకుడికి గాయాలు

తల్లాడ, జూన్ 18, ప్రభాతవార్త



తల్లాడ నుండి వైరా వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఆ యువకుడు మద్యం సేవించి కింద పడ్డాడా, లేక గుర్తు తెలియని వాహనం ఢీకున్నదా అనే విషయం తెలియరాలేదు. రోడ్డు పక్కన గాయ పడ్డ యువకుడిని 108లో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. పోలీస్లకు మాత్రం తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీస్లు తెలిపారు.

# కొట్లాట కేసులో రౌడీ షీటర్ రిమాండ్...

- వివరాలు వెల్లడించిన ఎస్సై రమాదేవి

కొత్తగూడెం/సుజాతనగర్, జూన్ 18 - ప్రభాతవార్త:



మహిళను కొట్టి గాయపరిచిన కేసులో రౌడీ షీటర్ మాలోత్ విజయ్ కుమార్ ను సుజాతనగర్ పోలీసులు మంగళవారం రాత్రి రిమాండ్ చేశారు. సుజాతనగర్ మండలం, హరిలాల్ తండా గ్రామానికి చెందిన మాలోత్ అరుణ అనే మహిళను పాత కక్షలు మనసులో పెట్టుకొని, అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ మాలోత్ విజయకుమార్, అతని తల్లి మాలోత్ గోపి, అదే గ్రామానికి చెందిన మాలోత్ సంతోష్ లు ఈనెల 3 వ తేదీన, బీరు సీసాతో దాడి చేసి కొట్టారని , గొడవను ఆపడానికి వచ్చిన మాలోత్ నారాయణ, బద్రి, సుశీల లను కూడా కొట్టి గాయపరిచినారని సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విషయమై సుజాతనగర్ ఎస్సై లీ. రమాదేవి కేసు దర్యాప్తు చేసి, మాలోత్ విజయ్ కుమార్, మాలోత్ సంతోష్, మాలోతు గోపీలను మంగళవారం అరెస్టు చేసి, కొత్తగూడెంలోని కోర్టు ముందు హాజరు పరిచి, రిమాండ్ కు తరలించినట్లు సబ్ ఇన్స్పెక్టర్ రమాదేవి వెల్లడించారు. ఈ కేసులో ముద్దాయి మాలోత్ విజయ్ కుమార్ గతంలో కూడా పలు కొట్లాట కేసులలో ముద్దాయిగా ఉన్నందున, అతని మీద సుజాతనగర్ పోలీస్ స్టేషన్లో ఇదివరకే రౌడీషీట్ కూడా ఓపెన్ చేసి ఉంది. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఎవరైనా ఏదైనా కొట్లాటలు, గలాటాలు, గొడవలు చేసినట్లయితే వారి పైన చట్టపరమైన తగు చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై రమాదేవి ఒక ప్రకటనలో హెచ్చరించారు. అలాంటివారు, ఇకనుండి అయినా మంచి ప్రవర్తన కలిగి ఉండవలసిందిగా సుజాతనగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పిట్ సెక్రటరీల ఆత్మీయ సమ్మేళనం

రుద్రంపూర్, జూన్ 18 - ప్రభాతవార్త:

రుద్రంపూర్ లో సివిల్ డిపార్ట్మెంట్ ఫిల్టర్ పెట్టినందు ఫిట్ సెక్రటరీల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ గారు సివిల్ డిపార్ట్మెంట్ ఏజీఎం రామకృష్ణ గారు డివైసీ అస్తరామయ్య గారు ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన ఫిట్ సెక్రెటరీలను ఐఎన్టిసి వైస్ ప్రెసి డెంట రజాక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, చిలక రాజయ్య, పోచం శ్రీను పాల్గొన్నారు.



# డ్రాప్ అవుట్ లేకుండా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-గురుకుల బాలుర కళాశాలను సందర్శించిన**
**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

బూర్గంపహాడ్, జూన్ 19, ప్రభాత వార్త: గిరిజన సంక్షేమ శాఖ గురుకులం కళాశాలలు ప్రారంభమైనందున విద్యార్థులు ఎవరు డ్రాప్ అవుట్ కాకుండా అందరూ కళాశాలలకు వచ్చే విధంగా సంబంధిత ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం మండలంలోని కృష్ణసాగర్ లోని గురుకుల కళాశాలలోని తరగతి గదులు డార్మెటరీ వంట రూములు పరిసరాలు స్టోర్ రూములను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కళాశాలలో వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రారంభమైనందున విద్యార్థులు ఎవరు ఆప్ సెంట్ కాకుండా అందరూ కళాశాలలో చేరేవిధంగా ప్రిన్సిపాల్ బాధ్యత వహించాలని, కొత్త మెనూ ప్రకారం విద్యార్థులందరికీ నమయానుకూలంగా పౌష్టికాహారమైన ఆహారం అందించాలని, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా సంబంధిత



ప్రిన్సి పాల్లు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండి వారికి సలహాలు సూచనలు ఇస్తూ ఉండాలని, 12 లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ క్రీడా మెటీరియల్ అందించినందున విద్యార్థులు వారికి ఇష్టమైన క్రీడలలో సంబంధించిన సమయము కేటాయించాలన్నారు. ఇన్ని రోజులు వారి ఊరి వాతావరణానికి అలవాటు పడి కళాశాలకు వచ్చినందున విద్యార్థుల యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులు కూడా ప్రిన్సిపాల్, అధ్యాపకులు సూచనలు సలహాలు పాటించి చదువు పట్ల అశ్రద్ధ చేయకుండా బాగా చదువుకొని అత్యుత్తమ మార్కులతో పాస్ కావడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకొని భవిష్యత్తులో మీరు ఏమి కావాలని అనుకుంటున్నారో సాధించే వరకు ప్రయత్నం చేస్తూనే ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు పంపించాలని ప్రిన్సిపాల్కు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర కుటుంబ సర్వేకి సంబంధించిన సీసీఎల్ మంజూరు చేయాలి

**-ఎంఈవోకు టీఎస్‌యూటీఎఫ్ వినతి**




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన సీసీఎల్ మంజూరు చేయాలని మండల విద్యాశాఖాధికారి టీ.రమకు టీఎస్‌యూటీఎఫ్ బృందం బుధవారం బాలికోన్నత పాఠశాల నందు వినతిపత్రి సమర్పించారు.గత సంవత్సరం నవంబర్‌లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావాల్సి న 5 సిసిఎల్ లను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యాధికారి రమ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్, మండల కార్యదర్శి పుష్పలత, సైదులు, ఉపాధ్యాయులు రజని, సరిత , నాగ సువర్చల,బసవరత్నం తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థాన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త : శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వచ్చి తప్పనిసరిగా గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి స్నానం చేసి దేవుని దర్శించుకుంటారని అందుకు కరకట్ట ప్రదేశాలన్నీ శుభ్రంగా ఉండేలా సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట అధికారి బి. రాహుల్ గ్రామపంచాయతీ ఈఓకు ఆదేశించారు. బుధవారం గోదావరి కరకట్ట పక్కన భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలు చెత్తను ఇష్టం వచ్చినట్టుగా పడవేయడంతో మంటలు చెలరేగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈఓకు సూచనలు ఇస్తూ తడి చెత్త కానీ పొడి చెత్త కానీ ఎవరు కరకట్ట ప్రదేశాలలో వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని కాపలా ఉంచాలని, భద్రాచలం పట్టణం మరియు వార్డులలో సేకరించిన చెత్తను కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ లోనే వేయాలని అన్నారు.



కరకట్ట పక్కన చెత్తను పడేయడం వలన దోమలు ప్రబలి భద్రాచలం ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని, అందుకు ప్రజలు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా మీ వద్దకు వచ్చే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో మాత్రమే



వేయాలని, ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చినట్టు పడవేయకూడదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా ప్రతి వార్డు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని ఆయన అన్నారు. అనంతరం కరకట్ట పక్కన తగలబడి పోతున్న చెత్త ప్రాంతాన్ని ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ప్రబలకుండా అదుపు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీవో కార్యాలయానికి కుర్చీలు వితరణ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



ఆల్‌పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ ట్రెజరీ కార్యాలయానికి 10 కుర్చీలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. ఎస్టీవో పరిధిలో గల చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపహాడ్, కూనవరం, చింతూరు, వి.ఆర్.పురం తదితర మండలాల్లోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈ కార్యాలయం నుంచే పెన్షన్‌లు మంజూరు అవుతాయని, ఆ క్రమంలో అనేకమంది పెన్షనర్లు కార్యాలయానికి వచ్చినప్పుడు కూర్చునేందుకు తగినంత కుర్చీలు లేక అవస్థలు పడుతున్నారని, చూసి చలించిన అసోసియేషన్ 10 కుర్చీలను సబ్ ట్రెజరీ ఏటీవో విష్ణురావు, ఎస్‌టీవో సుభద్ర,సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, క్రాంతికుమార్, కొండారెడ్డిలకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు డీ.శివప్రసాద్, ఎస్.రాజబాబు, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, సీత్యనాయక్, సూరిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో స్పెషల్ రౌండ్ దోమల మందు పిచికారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గల వసతి గృహాల్లో స్పెషల్ రౌండ్ దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని డాక్టర్ రుక్మాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. కేజీబీవీ హాస్టల్ దుమ్ముగూడెం, ఎస్సీ బాయ్స్ హాస్టల్ , ఎస్టి బాయ్స్ హాస్టల్, ఎస్సీ గర్ల్స్ హాస్టల్ దుమ్ముగూడెం, ఏ జి హెచ్ ఎస్ హాస్టల్ లక్ష్మీనగరం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్ లక్ష్మీనగరం నందు, కే రేగుబల్లి హాస్టల్ నందు స్పెషల్ రౌండ్ ఐఆర్ఎస్, ఏసి ఎం 5 దోమల మందు పిచికారి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ధర్మరాజు, హెచ్ఎం సావిత్రి, ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్, మలేరియాటెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్, గంగాధర్ గౌడ్, ధర్మయ్య ఏఎన్ఎం మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల అప్‌గ్రేడ్ చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో ఉన్న ఆశ్రమ పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటిడిఏ పీవోకు అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది గిరిజన విద్యార్థులు సుదూర ప్రాంతాలకు ఇంటర్ చదువులకు వెళ్లలేక 10వ తరగతి అనంతరం విద్యను మానేసి కూలీ పనులు చేసుకుంటున్నారని, వారి యొక్క ఉన్నత చదువులకు బీజం వేయాలంటే కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలను జూనియర్ కళాశాలను అప్‌గ్రేడ్ చేయాలని ఈ ఏజెన్సీ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పీవో దృష్టికి తీసుకుని వెళ్ళారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పర్ణశాల పీహెచ్‌సీలో గల సబ్‌సెంటర్ గౌరారంలో గల పైడాకులమడుగు గ్రామంలో డా.రేణుకారెడ్డి హెల్త్‌క్యాంపు నిర్వహించారు. గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పిస్తూ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులు దోమల ద్వారా వస్తాయని వివరించారు. కావున మనం వాడుకునేకుండీలను రెండు, మూడు ఒకసారి శుభ్రంగా కడుక్కోవాలని, వర్షాకాలం సీజన్‌లో వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలని, దోమతెరలను వాడాలని అవగాహన కల్పించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేగా చేయాలని సూచించారు. అనంతరం వ్యాధి నిరోధక టీ కార్యక్రమం నిర్వహించారు. క్యాంపులో మొత్తం 41 మంది పాల్గొనగా, వీరిలో నలుగురు గర్భిణీ స్త్రీలు,ఇద్దరు బాలింతలు, జ్వరం ఉన్న ఇద్దరికి వద్ద నుంచి రక్తపూతలు సేకరించారు. మిగతా వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకటనర్సమ్మ, హెచ్‌వీ అమ్మాజీ, హెచ్‌ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం పార్వతి, ఎంఎల్‌హెచ్‌పీ శిరీష, ఆశాలు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో చైల్డ్ లేబర్ చట్టాలపై అవగాహన సదస్సు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని కే. రేగుబల్లి పాఠశాల నందు ఏకలవ్య పాఠశాల నందు విద్యార్థులు మరియు తల్లిదండ్రుల తో చిల్డ్రన్స్ ఫారా లీగల్ వాలంటీర్స్ పిలకా వెంకటరమణారెడ్డి, జి.రమేష్ చైల్డ్ లేబర్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. 14 సంవత్సరాల లోపు పిల్లలను బాల కార్మికులుగా దుకాణములందు పెట్టకూడదని పాఠశాలకు పంపాలని అన్నారు. అలాగే మీ పిల్లలను 18 సంవత్సరాలు దాటిన బాలికలు 21 సంవత్సరాలు దాటిన యువజనులకు పెళ్లి చేయాలని, లేదంటే ఫోక్సో చట్టం కింద చట్ట రిత్య తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మధ్యలో పిల్లలను డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ గా అవ్వకుండా పాఠశాలకు పంపాలని, ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే పిల్లలను పంపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష పిలుపు**

సారపాక, ప్రభాతవార్త :




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకలో గల కామ్రేడ్‌ఆళ్ల గురు ప్రసాద్ ప్రాంగణంలో బూర్గంపాడు మండలం 18వ మహాసభ ఎండి సాజిద్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర నాయకులు అయోధ్య పాల్గొని మాట్లాడుతూ ... భారతదేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ అని, అధికారం ఉన్నా లేకున్నా లక్షలు ఎకరాలు పేదలకు పంచిన ఘనత సిపిఐ అన్నారు. నాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదంని వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం వరకు అలుపెరగని పోరాటాలు చేసింది వేలాదిమంది యువకులు ఈ దేశం కోసం అసువులు బాసారని వారి త్యాగాలు ను వృధా కానీ కొండ ప్రజల పక్షాన పోరాటం చేద్దామని అన్నారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాలు ఇళ్ల స్థలాలు ఇల్లు కాలనీలు నిర్మించిన ఘనత సిపిఐకే దక్కుతుందని, ఈ ప్రాంతాన్ని నాలుగుసార్లు ఎమ్మెల్యే, మూడుసార్లు ఎంపీగా పరిపాలించి అభివృద్ధికి బాటలేశామని, ఇంకా అభివృద్ధి చెందాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మికుమారి, మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వర్లు లడ్డా, సభ్యులు శ్రీనివాసరావు, అలవాల సీతారాం రెడ్డి, నాగేశ్వరావు, పిచ్చమ్మ,సిద్ధార్థ, సుబ్బారెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు,బాలకృష్ణ, గాదే శీను, భూక్య శీను, కూరపాటి దాస్, జహీరూ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాలు పరిశుభ్రతపై స్వచ్ఛమిత్రలకు అవగాహన...

**- పాల్గొన్న ఎంఈవో లీలారాణి**

**కొత్తగూడెం/సుజాతనగర్, జూన్ 18 - ప్రభాతవార్త:**

సుజాతనగర్ పి ఏమ్ శ్రీ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో స్వచ్ఛమిత్ర అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఏమ్ ఇ ఓ లీలారాణి అన్నారు పారిశుధ్య గా (స్కావెంజర్) కార్మికులగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న వారిని స్వచ్ఛ మిత్ర అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది పై రెండు స్వచ్ఛ మిత్రులు శిక్షణలో పాల్గొన్నారు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని లీలారాణి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరో ధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు తరగతి గదులు టాయిలెట్లు ఆటస్థలాలు అసెంబ్లీ ప్రాంతాలు సిబ్బంది గదులు నీటి ట్యాంకులు ఎలా శుభ్రపరుచుకోవాలనే అంశంపై ప్రతి ఒక్క పాఠశాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు పనులపై అవగాహన కల్పించారు పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు



కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు మండల విద్యాశాఖ అధికారి సంబంధిత అధికారులు ఉపాధ్యాయులు ఎంఇఒ లీలారాణి సింగభూపాలెం కాంప్లెక్స్ హెచ్ ఎం మాధవరావు సుజాతనగర్ కాంప్లెక్స్ హెచ్ ఎం కె పూర్ణమ్మ ఆర్ పి బిక్కు స్వచ్ఛ మిత్ర లు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి




**కొత్తగూడెం లీగల్, జూన్ 18 - ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ బుధవారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత




లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం డిస్టిక్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న శిశు గృహను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ జె. ఉపేందర్ పాల్గొన్నారు.

# సివిల్ హెచ్‌వోడీకి ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ నూతన పిట్ కమిటీ పరిచయం

**రుద్రంపూర్, జూన్ 18 - ప్రభాతవార్త:**

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్,సెంట్రల్ ఆర్గనైజ్ సెక్రటరీ జి.వీరాస్వామి.కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ లో బుధవారం రోజున డిపార్ట్మెట్, పిట్ కమిటీ నీ పరిచయం చేశారు. పిట్ కార్యదర్శిగా సందబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా జి.అప్పారావు, సలిగంటి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా టి.నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా ఏం.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జే.ప్రకాశ్, ఎస్.శివకుమార్, అడ్వైసర్‌గా కే.రాజేశ్వరరావును ఎన్నుకున్నట్టు మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అని, ఉత్పత్తి ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని ఈ సందర్భంగా నాయకులు మల్లికార్జున్ తెలిపారు. సివిల్ డిపార్ట్మెంట్‌లో ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్‌కు, నూతన కమిటీ నాయకులకు ఈ సందర్భంగా సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు శుభాకాంక్షలు తెలియజేశారు.



అనంతరం సివిల్ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి రామకృష్ణ కి పిట్ కమిటీ ల పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ వట్టికొండ మల్లికార్జున్, సెంట్రల్ ఆర్గనైజ్ సెక్రటరీ జి వీరాస్వామి,సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్,ఆఫీస్ బెర్రర్స్,ఎస్. నాగేశ్వరరావు,మండల రాజేశ్వరరావు,గుమ్మడి వీరయ్య, హీరాలాల్,ట్రేడ్స్ మెన్ కమిటీ అధ్యక్షులు ఆర్. సాంబమూర్తి , ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్(కమల్), సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి ఆర్థిక సహాయం

**- నగదును అందజేసిన ఉద్యోగులు, అధికారులు, నాయకులు**

**రుద్రంపూర్, జూన్ 18 - ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో ప్రతిసారి లాగే మంచితనానికి మారుపేరుగా వర్క్ షాప్ ఉద్యోగులు,వర్షాప్ హెచ్.ఓ.డిలు నిలిచారు. డీజీఎం, టి. శ్రీకాంత్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని ఒక పేదింటి అమ్మాయి పెళ్లి కొరకు వర్క్ షాప్ ఉద్యోగులు ఎంతో సహృదయంతో, మంచి మనసుతో వారికి తోచిన ఆర్థిక సహాయం చేయడంతో రూ. 17 వేలు జమ చేయడం జరిగింది, ఏరియా వర్క్ షాప్, హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఇంజనీర్స్ బి.శంకర్,టి.అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి సత్తార్ పాష,మరియు ఖాజా పాషా టర్నర్, సూపర్వైజర్స్, ఉద్యోగులందరి చేతుల మీదుగా జమ చేసిన 17 వేల రూపాయలను పెళ్లికూతురు అన్నయ్యకు ఇవ్వడం జరిగింది, వర్క్ షాప్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందంగా



ఉందని ఇంతకు ముందు కూడా అనారోగ్య కారణాలతో కుటుంబ పరిస్థితి బాగా లేనందున వారికి కూడా ఆర్థిక సాయం చేసిన వర్క్షాప్ ఉద్యోగులు ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులకు, సూపర్వైజర్లకు,నాయకులకు, అధికారులకు, అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియ జేస్తూ, ఈ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియడం జరిగింది.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఏరియా వర్క్‌షాప్, పీవీకేలో యోగా బూట్ క్యాంపు

**కొత్తగూడెం, జూన్ 18 - ప్రభాతవార్త:**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము మరియు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14.06.2025 నుండి 20.06.2025 కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరకమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు, ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పనితీరును మెరుగుపరుస్తుంది" అని అన్నారు.ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో ఈ యోగ బూట్‌క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం యోగ బూట్ క్యాంప్ నిర్వహణ ఏరియా వర్క్ షాప్, పీవీకే.5ఇంక్లైన్ మైన్‌లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పివికే.5 ఇంక్లైన్ మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, అనిల్ సాగర్ (అదనపు మేనేజర్), సాయి పవన్ (ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ), చిల్క రాజయ్య (ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ), అలాగే ఏరియా వర్క్ షాప్ డిజిఎం(ఈ ఎం) టి. శ్రీకాంత్, అధికారులు అనిల్, ఎ.ఉపేందర్, బి.శంకర్, ఏరియా వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ సాత్తర్ పాషా ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్బారావు మృతికి బండారు దత్తాత్రేయ సంతాపం

**కొత్తగూడెం, జూన్ 18 - ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మారెమల్ల సుబ్బారావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు.మారెమల్ల సుబ్బారావు జనసంఘ్ కాలం నుండి సిద్ధాంత నిబద్ధతతో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారని, ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిరని, వారు నిస్వార్థంగా సేవలందించారని ఆయన అకాల మృతి తనను తీవ్ర బాధకు గురిచేసిందని దత్తాత్రేయ పేర్కొన్నారు. మారెమల్ల సుబ్బారావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, వారితో తనకున్న సాన్నిహిత్యాన్ని దత్తాత్రేయ గుర్తుచేసుకున్నారు. మారెమల్ల సుబ్బారావు మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు తీరని లోటు అని దత్తాత్రేయ వారి సేవలను కొనియాడారు. ఆయన మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాయాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని, ఈ కష్ట సమయాన ఈ బాధను తట్టుకోవడానికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ప్రార్థిస్తున్నట్లు బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

# రిక్రూట్మెంట్ సెల్ నందు రోస్టర్ రిజిస్టర్లు తనిఖీ చేసిన లైజన్ ఆఫీసర్లు

**కొత్తగూడెం, జూన్ 18 – ప్రభాతవార్త:**

రిక్రూట్మెంట్ సెల్ నందు రోస్టర్ రిజిస్టర్లను సింగరేణి ఎస్సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, లైజన్ ఆఫీసర్, సింగరేణి ఎస్సి అసోసియేషన్ సంక్షేమ సంఘ బృందంసింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్‌లో బుధవారం తనిఖీ చేశారు. సింగరేణి ఎస్సి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్, సింగరేణి ఎస్సి అసోసియేషన్ సంక్షేమ సంఘ బృందం సింగరేణి సంస్థ రిక్రూట్మెంట్ సెల్ నందు అంతర్గత. ఎక్స్టర్నల్ నోటిఫికేషన్ లకు సంబందించి రోస్టర్ రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ సెల్ బెర్నడెట్ నికోలస్ గారు మాట్లాడుతూ రోస్టర్ రికార్డు ల తనిఖీ అనంతరం సింగరేణి సంస్థ రిక్రూట్మెంట్ సెల్ నందు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అన్ని రోస్టర్ రిజిస్టర్లను లను సక్రమముగా నిర్వహిస్తున్నట్లు ఎస్సి చీఫ్ లైజన్ ఆఫీసర్ మరియు వారి సభ్యుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్సి చీఫ్ లైసన్ ఆఫీసర్, జనరల్ మేనేజర్ మణుగూరు దుర్గం రామచందర్, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ సెల్ బెర్నెడెట్ నికోలస్, కొర్పోరేట్ ఎస్సి లైసన్



ఆఫీసర్ జి.మాలకొండయ్య, ఎస్సి ఉద్యోగస్తుల సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.వేంకటేశ్వర రావు, జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఎం (పర్సనల్) పి. వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, కమిటీ సభ్యులు పి.అంకుష్, బి.విజేందర్, సిహెచ్.నాగరాజు, డి.ప్రవీణ్ కుమార్, ఎం.మధు కృష్ణ, ఏ.రాంచందర్, పిఓఎ సిహెచ్ వెంకట రమణ, రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శభాష్...

**- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఫర్మామెన్స్ సూపర్**

**- ఆఫీసర్లు, డాక్టర్లు, స్టాఫ్‌కు అభినందనలు**

**- పేషెంట్ల్స్ పట్ల మీ అంకిత భావానికి నా సెల్యూట్**

**జిల్లా కలెక్టర్ కే కాదు సామాన్యులకి అదే చికిత్స, సదుపాయాలు**

**కొత్తగూడెం, జూన్ 18 – ప్రభాతవార్త:**

పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి నాకు గొప్ప సంతృప్తిని కలిగించింది. ప్రభుత్వాసుపత్రుల్లో ఈ తరహా మెయింటనెన్స్ ఉంటుందని ఊహించలేదు. చిన్న దవాఖాన అయినప్పటికీ, క్వాలిటీ ట్రీట్మెంట్ అందిస్తున్నారు అని స్టేట్ బ్యూరో జర్నలిస్టు, జాయింట్ సెక్రటరీ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ క్రాంతి జెట్టి అన్నారు. ఈ నెల 14న నా వైఫ్ డెలివరీ నిమిత్తం తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో కొనసాగుతున్న సీహెచ్ సీ (కమ్యూనిటీ హెల్త్ కేర్ సెంటర్ )కి వెళ్లాం. అక్కడి డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు టెస్టులు చేసి, నార్మల్ డెలివరీ చేశారు. రెండున్నర రోజుల పాటు అబ్జర్వేషన్ లో ఉంచారు. ఈ క్రమంలో ఓ సీనియర్ జర్నలిస్టుగా ఆసుపత్రి పనితీరును స్వయంగా పరిశీలించాను. శానిటేషన్ నుంచి స్టాఫ్ బిహేవియర్ వరకు సూపర్ గా ఉన్నది. ప్రైవేట్, కార్పొరేట్ తరహా లోనే శానిటేషన్ స్టాఫ్ ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తున్నారు. వాళ్ల పనితీరును సూపర్ వైజర్ సీరియస్ గా మానిటరింగ్ చేస్తున్నారు. ఎక్కడ అపరిశుభ్రంగా ఉన్నా, ఫోటోలు తీసి శానిటేషన్ స్టాఫ్ కు వార్నింగ్ ఇస్తున్నారు. ఓపీ కౌంటర్లు, వెయిటింగ్ రూమ్స్, వార్డులన్నీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ఈ దవాఖానకు పేదలే అత్యధికంగా వస్తున్న నేపథ్యంలో వాళ్లకు అవగాహన, అర్థమయ్యే రీతిలో డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర స్టాఫ్ చాలా పొలైట్ గా వివరించడం గొప్ప విషయం. రెండు రోజుల పాటు ఈ ఆసుపత్రిలో చాలా మంది పేషెంట్లతో నేను ప్రత్యక్షంగా మాట్లాడాను. వాళ్లంతా చాలా సంతోషంగా ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. కాన్పు అయి డిశ్చార్జ్ అయినా వారికి ఆసుపత్రి సిబ్బంది చొరవ తీసుకొని 102 వాహనం ద్వారా ఇంటికి పంపించడం అబ్బుర పరిచింది.ఇటీవలే జిల్లా కలెక్టర్ తన భార్యకి డెలివరీ చేపిస్తే, జిల్లా బాస్ కాబట్టి ఎక్కడైనా బాగా చూసుకుంటారు అని అనుకున్న కానీ అందరికీ ఒకే రకమైన వైద్యం, వైద్య సదుపాయాలు అందించడం చూసి ఈ జిల్లాలో ప్రభుత్వ వైద్యానికి ,అధికారులకి సెల్యూట్ చేయాలనిపించింది.నా భార్యకు డెలివరీ చేసిన గైనకాలజిస్టు డాక్టర్ అనుష లక్ష్మీ, పీడియాట్రిషియన్ డాక్టర్ కోటేశ్వరావు, డాక్టర్ శ్రీకాంత్ ,మిడ్ వైఫ్ సుజాత, నర్సింగ్ ఆఫీసర్లు జ్యోతి, స్రవంతి లకు ధన్యవాదాలు. ఇక ఆసుపత్రి డెవలప్ పై నిత్యం ఫోకస్ పెడుతున్న డీసీహెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, సూపరింటెండెంట్ డాక్టర్ రాం ప్రసాద్, ఆర్ ఎంవో డాక్టర్ సోమరాజు దొరలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు మండల స్థాయిలో జరిగిన ఎంపికలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 18(ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట,కరీంనగర్,అదిలాబాద్లోని క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశంకు విద్యార్థిని విద్యార్థులకు క్రీడాసామర్థ్యాల పరీక్షలను ఫిజికల్ డైరెక్టర్లు బుధవారం నిర్వహించారు.ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జరిగిన మండల స్థాయి క్రీడాసామర్థ్యాల పరీక్షల ఎంపికలను విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి(ఎంఈఓ)ఉండేటి ఆనంద్ కుమార్ పర్యవేక్షించారు.తుది ఎంపిక జాబితాను జిల్లా స్థాయికి పంపిస్తామని.స్పోర్ట్స్ సెలెక్షన్కు మండలంలోని వివిధ పాఠశాల విద్యార్థులు ముప్పై మంది పాల్గొన్నారని తెలిపారు. స్పోర్ట్స్ సెలక్షన్ నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్లు యల్ జయరామ్ ఎస్ కృష్ణ తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.



# బడిబాటలో భాగంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 18(ప్రభాతవార్త):**

బడిబాటలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఇంచార్జ్ ప్రిన్సిపల్ శంకర్ మహదేవన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటు కార్యక్రమం బుధవారం చేపట్టారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథిలుగా మొక్కల వెంకటయ్య, విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ హాజరైయ్యారు. పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పలు రకాల మొక్కలు నాటారు. అనంతరం మొక్కల వెంకటయ్యను శాలువాతో సత్కరించారు. అడవులు అభివృద్ధి. పర్యావరణ పరిరక్షణ, మొక్కలు ప్రాముఖ్యత నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఉద్దేశంను మొక్కల వెంకటయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు సునందరెడ్డి, రాజ్యలక్ష్మి, శాంతకుమారి వసంత, సుశీల, జయరాం, బాబురావు, బాలు, మోతిలాల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.







# పాల్వంచ మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 18 – ప్రభాతవార్త:**





పాల్వంచ మండలం పరిధిలోని నాగారం, కేశవాపురం గ్రామాలలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. బుధవారం నాగారంలో జరిగిన సదస్సులో తాసిల్దార్ ధారా ప్రసాద్‌తో కలిసి రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు విధానాన్ని కొత్వాల పరిశీలించారు రైతుల సందేహాలకు జవాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధారా ప్రసాద్, ఆర్ఐలు రవికుమార్ రెడ్డి, సిహెచ్ నలిన్ కుమార్, డి టి వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీ చైర్మన్ బరిపాటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం తగదు

**- ఆదివాసి సంఘాల జేఏసీ**

**పాల్వంచ టౌన్, జూన్ 18 – ప్రభాతవార్త:**

ాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని, బంగారు స్వామి గుంపు సర్వేనెంబర్ 444/1/106 లో ఉన్న 4 ఎకరాల ఆదివాసి పట్టా భూములను గిరిజనేతరుడైన వ్యక్తి కి పోలీసు వారికి అక్రమ పిర్యాదుల్తో ఆదివాసుల భూములను లాక్కునే ప్రయత్నాన్ని వారికి సివిల్ వివాదాల్లో సహకరిస్తున్న పాల్వంచ పోలీసులకు జోక్యం తగదని ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర స్పష్టం చేశారు. బుధవారం నాడు కంది పంట సాగులో ఉన్న ఆదివాసి పట్టా భూములను రైతులతో కలిసి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ పాల్వంచ మండల పరిధిలోని సర్వే నెంబర్ 444 ఏజెన్సీ ప్రాంతం 1/70 చట్టం పరిధిలో ఉన్నాయని పాల్వంచ పోలీసులు వారు తెలుసుకోవాలన్నారు నిన్ననే గౌరవ హైకోర్టు సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు ఉన్నప్పటికీ గిరిజనేతర్ల అత్యుత్సాహంతో పోలీసులు చరవాణి ద్వారా ఆదివాసిలను బెదిరిస్తున్నన్నారు. 444 సర్వే నెంబర్లో అన్యాక్రాంతమైన పట్టా భూములను తాము స్వాధీనం చేసుకొని ఆదివాసి పట్టా వారసులకు పంపిణీ చేస్తామన్నారు. తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి అక్రమంగా భూమిని కబ్జా చేసుటకు ప్రయత్నం చేస్తున్న గిరిజనేతరుడైన బొప్పన ధనుంజయరావుపై క్రిమినల్ కేసులు మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు వెంటనే జిల్లా పోలీస్ ఎస్పీ గారు నమోదు చేయాలని, ఆదివాసి పట్టాభూములకు ఎస్పీ గారు రక్షణ కల్పించాలని ఆదివాసి సంఘాల జేఏసీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు ఎలకమ్ రామకృష్ణ, జిల్లా నాయకులు పడిగ ప్రశాంత్,వాసం అంజిబాబు, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు జానకిరామ్ ఆదివాసి పట్టాదారుల వారసులు కొడెం ఆదినారాయణ, కొడెం బాబు, సుజాత,శేఖర్,సూర్యం, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



## పొద్దుటూరు బస్సుని తిరిగి పునరుద్ధరించాలి

### - ముష్టికుంట్లలో విజయవాడ ఎక్స్‌ప్రెస్ బస్సును నిలపాలి

### - ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ

**బోనకల్, ప్రభాతవార్త :**

ఖమ్మం నుంచి ప్రొద్దుటూరు మీదుగా బోనకల్ వరకు గతంలో నడిచిన ఆర్టిసి బస్సును తిరిగి పునరుద్ధరించాలని, ఖమ్మం విజయవాడ ఎక్స్ ప్రెస్ బస్సు ని ముష్టికుంట్ల లో నిలపాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా, మండల నాయకులు ఖమ్మం డిపో సూపరిండెండెంట్ బత్తినేని రాములకు బుధవారం ఖమ్మంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను ప్రొద్దుటూరు మీదుగా బోనకల్లు వరకు నడిపారని తెలిపారు. గత కొన్ని నెలలుగా బస్సును పూర్తిగా నిలిపివేశారన్నారు. ఆ తర్వాత ఖమ్మం నుంచి బోనకల్ మీదుగా లక్ష్మీపురం వరకు బస్సు సర్వీస్ ని నడిపారని తెలిపారు. దీనిని కూడా గత కొన్ని రోజులుగా నిలిపివేశారు అన్నారు. దీంతో లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, గార్లపాడు, గ్రామాల నుంచి కాలేజీకి వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. బోనకల్ కాలేజీ కి వచ్చే విద్యార్థులు బస్సు సౌకర్యం లేక కాలేజీకి రాలేకపోతున్నారని దీనివలన వారి చదువుకు తీవ్ర ఆటంకం కలుగుతుందన్నారు. ఖమ్మం వెళ్లే ప్రయాణికులు కూడా బోనకల్లు వరకు వచ్చి వెళ్ళవలసి వస్తుందన్నారు.



అదేవిధంగా ఖమ్మం టు విజయవాడ వయా బోనకల్ ఎక్స ప్రెస్ బస్సు ని ముష్టికుంట్ల లో స్టాప్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. బోనకల్ నుంచి ఖమ్మం, ఖమ్మం నుంచి బోనకల్ వెళ్లే ప్రయాణికుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. బోనకల్ నుంచి ఖమ్మం వచ్చే పల్లె వెలుగు బస్సులు మాత్రమే ముష్టికుంట్లలో ఆపుతున్నారని, ఎక్స్ ప్రెస్ బస్సులను నిలపటం లేదని దీని వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముష్టికుంట్లలో ఎక్స్ ప్రెస్ బస్సులను నిలపాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ప్రయాణికులు ఎంతో కాలం నుంచి కోరుతున్న ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ఎక్స్ ప్రెస్ బస్సు ను నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కమిటీ సభ్యుడు గూగులోతు నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హరీష్, ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల నాయకులు మర్రి సాయికుమార్, వల్లంకొండ సుశాంత్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు రాయపాటి నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల శాశ్వత పరిష్కారం చూపే వరకు విశ్రమించను

### - ప్రజలు ఆశించిన అభివృద్ధిని సాకారం చేయడమే లక్ష్యం

### - ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

### - ప్రభుత్వ భవనాలు, నిర్మాణాల నిర్వహణ బాధ్యతను అధికారులు విస్మరించవద్దు

### - పాల్వంచ ఏజెన్సీలోని ప్రతీ గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### - రూ.1.46 కోట్ల నిధులతో సీసీ రోడ్ల డ్రైన్ల, మంచినీటి పథకానికి శంకుస్థాపన



**పాల్వంచ, జూన్ 18 - ప్రభాతవార్త:**

ఆవిష్కృతకంగా ఉన్న సమస్యలుకు శాశ్వత పరిష్కారం చూపించేంతవరకు విశ్రమించను అని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కారేగట్టు, సత్యనారాయణపురం, ప్రభాత్ నగర్, తావిశలగూడెం, పాండురంగాపురం, పాత సూరారం, సోములగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో 1కోటి 46లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని,



అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ దీని రామకృష్ణ, ఎలక్ట్రికల్ తిదీని, సిపిఐ జిల్లా కార్యదర్శి శీరీ సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, ఉండ్రాతీ రవి, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, ఖ్రి గిరి, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, అమృతరావు, వజ్జ వాసు, వెంకట ముత్యం, గురువేష్, సురేష్, సుధాకర్, ప్రభాకర్, రామకృష్ణ, రామాచారి, కృష్ణ, అజిత్, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, వివిధ శాఖల దీనిలు తినిలు, అధికారులు, స్థానిక ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ రన్ ప్రారంభిన ఎమ్మెల్యే..

### - షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులకు శంకుస్థాపన

**పాల్వంచ, జూన్ 18 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ శ్రీనివాస్ కాలనీ, మినీ స్టేడియం లో ఒలంపిక్ రన్ లో భాగంగా జెండా ఊపి ఒలంపిక్ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే. అనంతరం 70 లక్షల వ్యయంతో నూతనంగా మూడు షటిల్ బ్యాట్మెంటన్ కోర్టులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డి వై అండ్ ఎస్ ఓ పదమారెడ్డి, కొత్వాల శ్రీనివాసరావు , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతరాములు, ఒలంపిక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ మహిధర్, వైస్ ప్రెసిడెంట్లు వై వెంకటేశ్వర్లు, మొగిలి జాయింట్ సెక్రటరీలు ఆదినారాయణ , శ్రీధర్ ,ట్రెజరర్ కాశి హుస్సేన్ లో పాల్గొన్నారు.






## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నేత గాదె పర్వతం

**మధిర జూన్ 18 ప్రభాతవార్త:**



బోనకల్ మండలం బ్రహణపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గాదే పర్వతం బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధిర క్యాంపు కార్యాలయంలో రాష్ట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ . జడ్పీటీసీ సుధీర్ బాబు. శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ నెహ్రు గారు. బ్రహణపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దప్రోలు సైదులు. మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరావు. బాబు. అచ్చయ. రామరావు తదితరుల పాల్గొన్నారు.

## తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

### - మూడు రోజుల్లో 86.92 లక్షల ఎకరాలకు 5,215 కోట్లు రైతుల ఖాతాల్లో వేసాం

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**బోనకల్, ప్రభాతవార్త:**



9 రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేసి తీరుతామని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన బోనకల్ మండలం జానకిపురంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఈనెల 16న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తూ వస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1,49,39,11 కోట్ల ఎకరాలకు తొమ్మిది వేల కోట్లు జమ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా వంటి కార్యక్రమాలతో ప్రతి సంవత్సరం రైతుల కోసం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. పదేళ్లు పరిపాలించిన వారు వరి వేస్తే ఊరే అన్నారు, మేము వ్యవసాయాన్ని పండుగల మారుస్తున్నాం, సరిగ్గా వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి వరి ఉత్పత్తి పెంచి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాం అన్నారు. వరితోపాటు ఇతర పంటల ఉత్పత్తి రాష్ట్రంలో గణనీయంగా పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

# మెరుగైన విద్యుత్ సేవలకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్, ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్స్

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
-విద్యుత్ సరఫరా ట్రిప్పు ను త్వరగా గుర్తించి, వెను వెంటనే మరమ్మత్తులు
-విద్యుత్ సంస్థల్లో ఆధునిక టెక్నాలజీ వినియోగం..
-రాష్ట్ర విద్యుత్ చరిత్రలో కీలక ఘట్టం
-బోనకల్ మండలం జానకిపురం సబ్ స్టేషన్ లో ప్రారంభించిన డిప్యూటీ సీఎం



బోనకల్, ప్రభాతవార్త:

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తు సరఫరా, అంతరాయం ఏర్పడితే వెను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేసేందుకు రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం, ఫాల్ట్ పాస్ ఏజ్ ఇండికేటర్స్‌లు ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం జానకిపురం సబ్ స్టేషన్ లో ళిగినీలీళీ, నీశి వ్యవస్థలను, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఈ ఆధునిక పరిజ్ఞానాన్ని ఎన్పిడిసి ఎల్, ఎస్పీడిసిఎల్ రెండు సంస్థల పరిధిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. ఎక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయిందో కంప్యూటర్ ద్వారా గుర్తిస్తారని, ఎన్పిడిసిఎల్, ఎస్పీడిసిఎల్ కార్యాలయంలోని డాష్ బోర్డు ద్వారా కూడా రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సమస్య ఏర్పడినా గుర్తించే అవకాశం ఈ ఆధునిక వ్యవస్థల ద్వారా వీలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.



రియల్ టైం ఫీడర్ మేనేజ్మెంట్ సిస్టం అనేది సబ్ స్టేషన్లలోని ఫీడర్ల పర్యవేక్షణ, నియంత్రణ, రక్షణ మరియు రియల్ టైం ప్రాతిపదికన సమాచారాన్ని తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యుత్ సరఫరాకు సంబంధించిన ప్రతి సమాచారం కంప్యూటర్ ఆధారితంగా నమోదు అవుతుందని తెలిపారు. ఈ వ్యవస్థ వినియోగదారులకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా ఎక్కడైనా విద్యుత్ సరఫరా లో సమస్య ఏర్పడితే విద్యుత్ సిబ్బంది వేను వెంటనే ప్రతిస్పందించేందుకు సహకరిస్తుందని వివరించారు. మొదట రాష్ట్రంలోని 100 సబ్ స్టేషన్లలో ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇకపోతే మరో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఫాల్ట్ పాసెజ్ ఇండికేటర్ అనేది విద్యుత్తు సరఫరా లో సమస్యను అతి త్వరగా గుర్తించడానికి, ఏ ప్రాంతంలో సమస్య ఏర్పడిందో తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని గుర్తించే సమయం గననీయంగా తగ్గుతుందని తెలిపారు. విశ్వసనీయతను మెరుగుపరచడానికి, విద్యుత్ సరఫరాను అతి త్వరగా పునరుద్ధరించడంలో సహాయపడుతుందని తెలిపారు. మొదటి దశలో 25 కిలోమీటర్ల కంటే ఎక్కువ పొడవైన 33కెవి 11కెవి లీడర్లలో లోపాలను త్వరగా గుర్తించి సరఫరాను పునరుద్ధరించడానికి 1000 ఎఫ్పిఐ లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు

- ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక
- మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం
- ఈ నెల 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రదానం
- సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం



కొత్తగూడెం, జూన్ 18 – ప్రభాతవార్త:

సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పిలెట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్‌లో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు.

ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు.

ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్. బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి.

భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడి గా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్సు కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి.

బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు , కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.

# గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి

-ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

బూర్గంపహాడ్, జూన్ 19,ప్రభాతవార్త:



మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన కుటుంబాల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కలిసి దర్తీ అభా యోజన అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని దానిని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం బూర్గంపాడు మండలం కృష్ణసాగర్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దర్తీ ఆభా యోజన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఐటిడిఏ పీవో రాహుల్ను గ్రామస్తులు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్తీ ఆభా యోజన గ్రామ సభకు వచ్చిన గిరిజనులకు గ్రామ సభలో అధికారులు చేపడుతున్న కార్యాచరణ, గిరిజనులకు అందిస్తున్న వివిధ రకాల కార్డుల గురించి ఆయన వారికి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల సౌకర్యార్థం ధర్తీ ఆభా యోజన అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, భద్రాద్రి కొత్తగూడెంలోని ఏజెన్సీ ఏరియాలో 130 గ్రామ పంచాయితీలను సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఆ గ్రామ పంచాయితీలో కృష్ణసాగర్ కూడా ఉందని, అందుకు గ్రామ పంచాయితీలో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే తప్పని సరిగా ప్రతి మనిషికి గుర్తింపు కార్డు అనేది తప్పని సరి అని, అటువంటి గుర్తింపు కార్డులను అధికారులే వచ్చి మీ గ్రామస్తుల సమక్షంలో మీకు కావాల్సిన కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి మనిషికి తప్పని సరిగా ఆధార్ కార్డు, కుల ధృవీకరణ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ఆయుష్మాన్ భారత్, ఆర్ఎస్ఆర్ పట్టాలు, జనన్ కార్డులు, ఎన్ఆర్ జీఎస్ మొదలగునవి అర్హులైన ప్రతి గిరిజనులకు అందిస్తారని, వీటి వలన ప్రభుత్వం నుండి రావలసిన ఏ పథకాలైన సులభంగా మనము తీసుకోవచ్చునని అన్నారు. ఇటువంటి కార్డులు తీసుకోవాలంటే మనము తప్పని సరిమీ సేవ సెంటర్కు నెట్ సెంటర్కు వెళ్లి ఇబ్బందులు పడే వాళ్ళమని అటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్డులు జారీ చేసే కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రతి ఒక్క గిరిజన కుటుంబాలు మీ యొక్క పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సంబంధితఅధికారులు కుటుంబంలోని ఏ ఒక్కరిని మిస్ చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా వారికి కావలసిన కార్డులు రిజిస్ట్రేషన్ చేసి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో బాలయ్య, ఎంఏఓ కృష్ణయ్య, డాక్టర్ లక్ష్మి, ఏవో శంకర్, ఏపివో విజయలక్ష్మీ, ఆర నరసింహరావు, ఏపిఎం నాగార్జున, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, మీసేవ నిర్వాహకులు నాగేశ్వరరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యకేసులో పాలుపంచుకున్న మరో ఆరుగురు అరెస్టు

-వివరాలను వెల్లడించిన ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్

భద్రాచలం, ప్రభాతవార్త :

ఈ నెల 7వ తేదీన భద్రాచలం పట్టణంలో జరిగిన కణితి సతీష్ (25) హత్య కేసులో పోలీసులు ప్రధాన ముద్దాయి అయిన గుంజా సాయిరామ్ అరెస్టు చేయగా ... హత్య పాలుపంచుకున్న 12 మందిని శుక్రవారం అరెస్టు చేశారు. అదేవిధంగా తాజాగా బుధవారం మరో ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ వెల్లడించారు. భద్రాచలంకు చెందిన మురాల ప్రదీప్, కొండవీట భవన్‌కళ్యాణ్, షేక్ షరీఫ్, పగిడిపాటి మురళీకృష్ణ అలియాస్ బన్ను, సారపాకకు చెందిన వల్లెపు నాని, ఆంధ్ర రాష్ట్రం .. ఏఎస్ఆర్ జిల్లా.. ఎటపాక మండలానికి చెందిన దామర్ల రమేష్‌లను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మిగిలిన నిందితుల కొరకు ముమ్మరంగా పోలీసుల గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని తెలిపారు. ముద్దాయిలను పట్టుకోవడంలో కృషి సల్పిన సీఐ నాగరాజు, ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, సంతోష్‌లను అభినందించారు.



# సాగర్ కెనాల్స్ మరమ్మతులు చేపట్టాలి

-కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలి

-కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం నిరసన

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిది :

సాగర్ ఆయకట్టు చివరి భూములకు సాగు నీరు అందించేందుకు కెనాల్స్ మరమ్మతులు చేపట్టాలి అని, కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం నాయకులు బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతు భరోసా, బ్యాంకు రుణం మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న రైతులకు రుణమాఫీ రైతు భరోసా అందించాలి అని, నకిలీ విత్తనాలు సరఫరా పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం సాగర్ ఎడమ కాలువ నిర్మాణం చేశారు అని గత ఐదు ఆరు సంవత్సరాల గా ఆయకట్టు పరిధిలో ఉన్న చివరి భూములకు సాగు నీరు అందక పంటలు ఎండి పోతున్నాయి అన్నారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదు అని రెండు లక్షల రూపాయలు పైన ఉన్న రైతులకు ఏఒక్క రైతుకు రుణమాఫీ నోచుకోలేదు అని పేర్కొన్నారు . రెండు లక్షల రూపాయలు పైన ఉన్న అప్పు బ్యాంకు లకు చెల్లిస్తే, రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు జమ చేశారు కానీ, రుణమాఫీ కాలేదు అన్నారు.,గత రబీ సీజన్లో కూడా రైతులందరికీ భరోసా అందలేదు అన్నారు. పెండింగ్ నిధులు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా లో నకిలీ విత్తనాలు సరఫరా



పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, మహిళా రైతు కో కన్వీనర్ గుడ్డూరి ఉమా, జిల్లా కమిటీ సభ్యులు తూళ్లూరు రమేష్, కోలెటి ఉపేందర్, మల్లెంపాటి రామారావు,కందుల భాస్కర్ రావు, యనమద్ది రామకృష్ణ, బోడేపూడి వీరభద్రం, వడ్లమూడి మధు, పాపినేని వెంకట్రావు, అప్పారావు, గుమ్మా శ్రీను,జట్ల ఆనందరావు, సంక్రాంతి గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు




## గ్రామీణ వైద్యుడు ఫరూక్ సేవలు మరువలేనివి

కామేపల్లి, జూన్ 18 ప్రభాత వార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పరిసర గ్రామాల ప్రజలకు గ్రామీణ వైద్యుడు ఫరూక్ చేసిన సేవలు మరువ లేనివని కోలా లక్ష్మణరావు అన్నారు.ఇటీవల మృతి చెందిన గ్రామీణ వైద్యుడు ఫరూక్ సంతాప సభ ముచ్చర్ల లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనం తరం పలువురు మాట్లాడారు. అనారోగ్యంతో వైద్యశాలకు వస్తే తమకు మెరుగైన సేవలు అందించడంతోపాటు ఆరోగ్యం కుదుటపడేంతవరకు భరోసా కల్పించేవారని అన్నారు. ఆయన ఆకస్మిక మరణం తమను ఎంతో ఆవేదనకు గురిచేసిందని కొందరు కన్నీటి పర్యంతమయ్యారు.అనంత రం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామస్తులు వీరబాబు,ఫక్రుద్దీన్, సైదులు, లాలు,నాగేశ్వరావు, పుల్లయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న సబ్సిడీ వంటగ్యాస్...!

-హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్‌లో యదేచ్ఛగా వినియోగం...!

-అక్రమంగా సిలిండర్లు అమ్ముతున్న గ్యాస్ డెలివరీ బాయ్స్, ప్రైవేటు వ్యక్తులు...!

-పట్టించుకోని రెవెన్యూ పౌరసరఫరా అధికారులు...!



వైరా, జూన్18, ప్రభాతవార్త:

వైరా మండల పరిధిలోని కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులకు సరఫరా చేస్తున్న వంట గ్యాస్ పక్కదారి పడుతుంది. కమర్షియల్ సిలిండర్లకు బదులుగా గృహ వంట గ్యాస్‌ని హోటళ్లు, రెస్టారెంట్‌లు, టిఫిన్ సెంటర్ చాయ్ కేఫ్, చిరు వ్యాపారస్థులు వీటిని వినియోగిస్తున్నారు. గృహ గ్యాస్ సిలిండర్లు వ్యాపారస్థులకు సరఫరా చేస్తున్న మూట గట్టిగానే ఉంది. ఒక్కొక్క గ్యాస్ సిలిండర్ పైన రూ.200ల నుంచి రూ.300ల వరకు అదనంగా వసూతులు చేస్తున్నారు. ఈ దందాలో ముఖ్యంగా గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన వారు, ఎటువంటి అవసంతలు లేకపోయినా బయట వ్యక్తులు వారి ఇంట్లోనే నిల్వ ఉంచిన గృహ గ్యాస్ సిలిండర్లను కెజిల చొప్పున రీఫిల్ చేస్తున్నారు. ఇళ్లల్లో వినియోగించే గ్యాస్ సిలిండర్ ఎరుపు రంగులో ఉంటుంది. దీనిలో 14.2 కిలోల గ్యాస్ ఉంటుంది. దీని ధర రూ.950లు ఉంది. ఈ గ్యాస్‌ను ఇళ్లల్లో వంటలకు మాత్రమే ఉపయోగించాలి. అంటే హోటళ్లు, రెస్టారెంట్లు, కేటరింగ్, పరిశ్రమలు, తదితర వాటికి కమర్షియల్ సిలిండర్లను వాడాలి. ఇవి నీలం రంగులో ఉంటాయి. 19 కిలోల గ్యాస్ ఉండే సిలిండర్ ధర ప్రస్తుతం రూ.2050లు ఉంది. గృహ వినియోగ గ్యాస్‌తో పోలిస్తే కమర్షియల్ గ్యాస్ ధర ఎక్కువ ఉండటంతో వ్యాపారులు దొడ్డిదారిన గృహ వంట గ్యాస్‌ను వినియోగిస్తున్నారు. ఇందుకు గ్యాస్ డెలివరీ బాయ్స్ సహకరిస్తున్నారు. వంట గ్యాస్ బుకింగ్‌కు ఆన్‌లైన్ విధానం ఉన్న గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు ఏదో ఒక రకంగా వంట గ్యాస్ సిలిండర్లను వ్యాపారస్థులకు అవసరాలకు సరఫరా చేస్తున్నారని అన్నారు. వంట గ్యాస్ బుక్ చేయాలంటే రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ నుంచి ఆన్‌లైన్‌లో గ్యాస్ బుక్ చేస్తేనే సిలిండర్ డెలివరీ చేయాలి. కాని హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్డు ప్రక్కన ఉండే టిఫిన్ సెంబర్లకు వంట గ్యాస్ సిలిండర్లు ఎలా ఇస్తున్నారు అనే విషయం ఎవరికి తెలియడం లేదు. అక్రమంగా గ్యాస్ సిలిండర్ దందాపై కేసులు నమోదు చేసే అధికారం రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారులకు ఉంటుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీ పైన, అక్రమంగా నిర్మించిన వ్యక్తుల పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

కామేపల్లి,జూన్ 18 ప్రభాత వార్త:

కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో దళిత మహిళలపై దాడికి పాల్పడటం అమానుషమని ఎం ఎస్ పి,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజ య్య బుధవారం అన్నారు.దా డికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన అనంత రం ఆయన విలేకరులతో మాట్లాడారు.కులం పేరుతో దూషించిన వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని కోరారు.పింజరమడుగు గ్రా మంలో దాడిలో గాయపడిన చిప్పలపల్లి శ్రీనివాసరావు, చిప్పలపల్లి ఆనందరావులతో పాటు మహిళలను ఎమ్మార్పీ ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు.అధికార పార్టీ నాయకులు దళితులపై దాడులు చేయటం సరైన విధా నం కాదని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ నాయ కుల దాడిలో చిప్పలపల్లి శ్రీనివాసరావు తీవ్రంగా గాయ పడ్డాడని ఆయన ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని కోరారు.లేని యెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశం లో కామేపల్లి మండల ఎమ్మా ర్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్,సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్,మామిడాల మోహన్ రావు,ఆదూరి ప్రసా ద్,సింగరేణి మండల నాయకు లు ఆదెర్ల రాములు,ఉపేందర్, అంజయ్య,నాగేంద్రబాబు, శ్రీని వాస్,పాలె మధు,నాయకులు, కార్యకర్తలు,బాధితులు తదిత రులు పాల్గొన్నారు.

# వర్షపు నీరు కోసం రైతన్నల కంట కన్నీరు

ఎండమావుల్లా మారిన వర్షాలు

కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త :


ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉండడంతో ఎంతో హుషారుగా మెట్ట పంటలు పత్తి సాగుచేసిన మండల రైతాంగం పత్తి విత్తనాలు కొంత మొలకలు ఎత్తి కొంత మొలకలు రాకపోవడంతో పాటు గత కొన్ని రోజులుగా సరైన వర్షాలు కురువకపోవడంతో వర్షపు నీరు కోసం రైతులు కంట కన్నీరు పెడుతున్నారు. పత్తి మద్దతు ధర రైతులకు అనుకూలంగా కూలంగా ఉండటంతో మండలంలో అనేక మంది రైతులు మిర్చి విస్తీర్ణం తగ్గించి పత్తి సాగు వైపు మొగ్గు చూపారు వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం ఎంతో ఉత్సాహంగా మెట్ట పంటలు సాగు చేసిన రైతాంగం పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది. ఎండమావుల్లా మారిన వర్షాలతో నేడు రైతులు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వివరాల్లోకెళ్తే ప్రస్తుత వ్యవసాయ సీజన్ మే నెలలోనే వర్షాలు కురవడంతో సింగరేణి మండల వ్యాప్తంగా రైతులు సుమారు 15000 ఎకరాలకు పైగా పత్తి సాగు చేస్తున్నారు. ప్రారంభంలో కురిసిన వర్షాలకు దుక్కులు దున్ని లక్షలాది రూపాయల పత్తి విత్తనాలను నాటారు. అయితే జూన్ నెలలో ఒకేసారి వాతావరణం మార్పులు రావడం ఆశించిన స్థాయిలో పత్తి విత్తనాలు మొలవకపోవడంతో అనేక ప్రాంతాల్లో రైతులు ఆందో ళన చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపా యల పెట్టుబడులు పెట్టి విత్తనాలు నాటిన క్రమంలో అవి మొలవకపోవడంతో మరల విత్తనాల కోసం పాకులాడాల్సి న పరిస్థితి నెలకొన్నదిదుక్కులు దున్ని పత్తి విత్తనాలు నాటుకుని నెల రోజులు కావస్తున్న వర్షాలు కురవకపోవడంతో రైతులు విత్తనా లను మొలకెత్తించేందుకు మోటర్ల ద్వారా, డ్రిప్ స్ప్రింకర్లతో మొలకెత్తించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కరెంటు కూడా సక్రమంగా ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే నాటిన విత్తనాలు మొలకెత్తకపోవడమే కాకుండా.. భవిష్యత్ అంధకారం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు పదివేల రూపాయల పైన విత్తనాలు దున్నుడు ఖర్చులకు రైతులు ఖర్చు చేశారు.ముఖం చాటేసిన వరుణ్ణి రాక కోసం నిరీక్షిస్తున్నారు ఈ నెలలో అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. వరుణ దేవుడి రాకకోసం రైతులు ఆత్రుతగా ఎదురుచూస్తూ కలత చెందుతున్నారు. నెల రోజులుగా ఆశించిన వర్షాలు లేకపోవటంతో మండల వ్యాప్తంగా గ్రామాల్లో వారం రోజులుగా వరుణ దేవుడికి పూజలు చేస్తున్నారు.





# అసంపూర్తిగా ఆగిపోయిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తిచేయాలి

**- మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**

మణుగూరు మండలంలో అసంపూర్తిగా ఆగిపోయినటువంటి అభివృద్ధి పనులను తక్షణమే పూర్తిచేయాలని బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్‌లు డిమాండ్‌చేశారు. బుధవారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో మండలంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బాంబేకాలనీ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి చినరావిగూడెం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఆవుల నర్సింహారావు, అక్కి నర్సింహారావు, వేర్పుల సురేష్, ప్రభుదాస్, వెంకటయ్య, జావిద్‌పాషా, మేకల రవి, మడి వీరన్నబాబు, సకిని బాబూరావు, కలగుర శంకర్, తురక రామకోటి, కుంపాటి శ్రీను, కట్టా రాజ్‌కుమార్, రుద్ర వెంకట్, పొడుతూరి విక్రం, రాహుల్‌గౌడ్, జక్కం రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పినపాక అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలి

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం**


**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**



పినపాక నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరుచేయాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మరిన్ని అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్లు, ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు.

# ఉనికి కోసమే దొంగ నిరసనలు

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్**




**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**

పినపాక నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్‌పార్టీ నాయకులు దొంగ నిరసనలు చేస్తున్నారని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మునుపెన్నడూ లేనివిధంగా మణుగూరు మండలంతో పాటు మున్సిపాలిటీలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వాటిని చూసి తట్టుకోలేకనే తమ ఉనికిని కాపాడుకోవడం కోసం బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ధర్నాలు, నిరసన, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పెద్దఎత్తున ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పినపాక ఏజెన్సీలో జరుగుతున్న అభివృద్ధి పనులు బీఆర్ఎస్‌పార్టీ నాయకుల కళ్లకు కనపడడంలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నిద్రపోతున్న బీఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలన్నారు. ప్రజాప్రభుత్వంపై, అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేపై నిందలువేస్తూ దొంగ ధర్నాలు, నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తే ఊరుకునే ప్రసక్తేలేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ప్రజలు బీఆర్ఎస్‌పార్టీకి తగినబుద్ది చెప్పినా వారికి ఇంకా అర్ధంకావడంలేదన్నారు. పినపాక నియోజకవర్గాన్ని ఇసుక దందాలు, భూకబ్జాలు, సెటిల్‌మెంట్లతో దోచుకొని దాచుకున్నారు తప్ప ఏరోజూ అభివృద్ధి గురించి మాట్లాడని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఈరోజు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుంటే చూసి తట్టుకోలేక నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న ముగియనున్న దోస్త్ మూడవవిడత ప్రక్రియ

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**



2025-26 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు దోస్త్ మూడవ విడత ప్రక్రియ ఈ నెల 19న ముగుస్తుందని మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.రవి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. అర్హత కలిగిన ఇంటర్ పాసైన ఎస్టీ విద్యార్థులు బీఎస్సీ(ఎంపీసీ), (ఎంపీసీఎస్), బీజెడ్‌సీ, ఎంబీజెడ్‌సీ, బీకాం(సీఏ అండ్ జనరల్), బీఏ, హెచ్ఈపీ, ఈపీపీలో ఆయా గ్రూపుల వారీగా మిగిలిన సీట్ల కొరకు విద్యార్థులు సర్టిఫికెట్లతో నేరుగా కళాశాలలో సమర్పించాలని ఆయన కోరారు.

# నిరంతర పోరాటాలు

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**

ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండల విద్యానగర్‌కాలనీ, బాపూజీనగర్, మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్, మేదరబస్తీ గ్రామాల్లో నిర్వహించిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలపక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. మణుగూరు మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అనేకమార్లు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదన్నారు. కనీసం కాల్వలు కూడా శుభ్రం చేయడంలేదన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యవ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరచకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ నెల 26న మణుగూరు కిన్నెరా కళ్యాణమండపంలో జరగనున్న సీపీఐ మండల, పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, జీవీ సీతారాములు, సత్యనారాయణ, వేర్పుల నరేష్, తోట రమేష్, రాజబాబు, ఆంజనేయులు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న అధికారులకు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పనిచేసున్న ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు కొత్తగూడెం కార్పోరేట్‌కు, జి.కళ్యాణ్‌రాం ఎస్వోటుజీఎంగా జేవీఆర్ ఓసీ-2 సత్తుపల్లికి వెళుతున్న సందర్భంగా స్థానిక గోల్డెన్ ఫంక్షన్‌హాలు నందు ఏరియా సిరేగేణి మాల ఉద్యోగుల సంఘం, మాలమహానాడు, అంబేద్కర్ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఘనంగా సన్మానించారు. పదోన్నతిపై వెళుతున్న కె.వెంకట్రావు, జి.కళ్యాణ్‌రాంలకు పుష్పగుచ్చాలు, జ్ఞాపికలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి మణుగూరు ఏరియాలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏజీఎం(ఐఈడీ) శ్రీకాంత్, రిటైర్డ్ జీఎం ఎస్సీ, మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పప్పుల జాన్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పి.వెంకట్, బీజేపీ అధ్యక్షులు భిక్షపతి, మాలమహానాడు అధ్యక్షులు వేర్పుల నరేష్, రాంశంకర్, రామకృష్ణ, కర్నె రవి, బూర్గుల వెంకటేశ్వర్లు, వేర్పుల రవి, బేతం కిరణ్, మయ్యా శ్రీనివాసరావు, దాసరి వెంకట్, బూర్గుల సతీష్, బూర్గుల శేఖర్, వేర్పుల సురేష్, జీవరత్నం, సురేష్, కృష్ణ, రాజ్‌కుమార్, రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన కర్మలకు బియ్యం వితరణ

**పినపాక ప్రభాతవార్త, జూన్ 18:**

మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన గుండారపు ఆదిలక్ష్మి (90) అనారోగ్య కారణం తో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం బుధవారం బాధిత కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించారు. దశదిన కర్మలకు నిమిత్తం 25 కేజీల బియ్యంను మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నెల ఈశ్వరయ్య,గుమ్మల బాబు,గుండారపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంతోగులో హెల్త్‌క్యాంప్



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 18 :**

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుగ్గ పంచాయతీలోని ఖమ్మంతోగులో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ సునీల్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, ప్రియభారతి, కౌసల్య, శ్రీకాంత్, శాంత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై సీఎం స్పందించాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**




జూన్ 21, 22,లలో నిజామాబాదులో జరిగే టీయుసిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని బుధవారం మున్సిపల్ కార్యాలయం సీతారామ టాకీస్ వాటర్ సప్లై విభాగంలోని మస్టర్ అడ్డాల వద్ద రాష్ట్ర మహాసభల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, వాటర్ సప్లై యూనియన్ అధ్యక్షులు డి మహేష్ పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ శాఖకు మంత్రి లేకుండా చేయడం బాధాకరమన్నారు. మున్సిపల్ కార్మికుల చెప్పుకునేందుకు ఈ రాష్ట్రంలో ఎవరిని కలవాలో అర్థం కావడం లేదని ఈ సందర్భంగా అన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం కంటే మెరుగైన ప్రజా పాలన అందిస్తామని ప్రజలను ఓట్లు వేయమని 420 హామీలు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పట్టణ ప్రజల పరిశుభ్రం ఆరోగ్యం కోసం నిత్యం ఉదయాన్నే 4 గంటలకు పట్టణ ప్రజలు నిద్రలేవక ముందే బజార్లు కాలువలు మురికి చెత్తని అంతా శుభ్రం చేసి డంపు యార్డ్ కి తరలిస్తున్న కార్మికుల ఎడల కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు మున్సిపల్ కార్మికులు దేవుళ్ళు అని పొగిడారు, దీనితో ఆ కార్మికుల కుటుంబాలు జీవితాలు మారలేదని అన్నారు. కనీసం రేవంత్ రెడ్డి గెలిచారు అధికారం దక్కించుకున్నారు తప్ప కార్మికులకు వరగబెట్టింది ఏమీ లేదని దుయ్యబట్టారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యల కోసం పనిచేస్తున్న ఈ మట్టి చెత్త కార్మికులని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయల వేతనాన్ని ప్రభుత్వమే ఈ జీతాన్ని ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. నిజామాబాదులో జరుగు రాష్ట్ర మహాసభను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో, భారతి కుమార్ బోయపోతుల వెంకన్న, ఉమా, సదా, ఫయాజ్ ,నరసింహారావు, బాలాజీ, నందు, ఎల్లాబాయి, రాములు, శంకర్,నాగరాజు, సంజు సంపత్,బాజీ,రాకమ్ రవి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయండి

**ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:**




ఈనెల 29న ఇల్లందు 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించ తలపెట్టిన సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, కే సారయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని విఠల్ రావు భవన్ లో బుధవారం ఏర్పాటైన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఐ పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను చర్చించి తగు సూచనలు,సలహాలు అందించారు. ఇటీవల కాలంలో అమరులైన సిపిఐ నాయకులకు, ఆపరేషన్ కగార్ లో మృతి చెందిన మావోయిస్టులకు సంతాపం వ్యక్తం చేశారు. అధికార పార్టీతో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడతామని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ముఖ్యపాత్ర పోషించిందనీ గుర్తు చేశారు . నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన, కార్మిక కర్షక సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పేదల పక్షాన ఇండ్ల స్థలాలు, భూ పోరాటాలు నిర్వహించాలని, నిరుపేదలకు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 29న జరిగే పట్టణ మహాసభకు సిపిఐ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాగాని హరీష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాన శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొల్లి కొమరయ్య, సదానందం, సిపిఐ మహిళ నాయకురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పింజరమడుగు బాధితులను పరామర్శించిన ఏంఆర్‌పిఎస్ నాయకులు

**ఇల్లెందు, అర్బన్, జూన్ 18, ప్రభాతవార్త :**



ఇల్లెందు నియోజకవర్గం కామేపల్లి మండలం పెంజరమడుగు దళిత కాలనీ మాదిగ పల్లె మీద కొంతమంది కమ్మ భూస్వాముల దాడిలో గాయపడిన వారిని బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏం ఆర్ పి ఎస్ నాయకులు పరామర్శించారు.మహిళలను చూడకుండా మూడు గ్రూపులుగా చేసి దాడి చేసిన సంఘటనతెలిసిందేనని 14 వ తేదీన ఉదయం 11, 12 గంటల మధ్యలో శ్రీను అనే రిటైర్డ్ ఉద్యోగి మీద మొదటి దాడి ఆ సాయంకాలం ఆనందరావు అనే ఆటో డ్రైవర్ తెల్లవారి 16 తారీఖు నాడు మా నాన్నగారిని ఎందుకు కొట్టారని అడగటం పోయిన ముగ్గురు కుమార్తెలను ఆనందరావు భార్యని వివస్త్రనంగా కర్రలు తీసుకొని దాడి చేయడం జరిగిందన్నారు ఈ దాడిని హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భావిస్తూ 1985 చుండూరు ఘటన 90 కారంచేడు నీరుకొండ పందిరిపై నాడు తెలంగాణ సాధించిన తర్వాత పుంజరమడుగు లో నాటి పరిస్థితులే కనపడుచు న్యాయనీ ఇలాంటి దాడిని ప్రజాస్వామ్యవాదులు పాత్రికేయ మిత్రులు అభ్యుదయ బావులు పనులు కళాకారులు విప్లవ మేధావులు ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ ఈ చర్య మరొకమారు జరిగితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాయకత్వంలో దశల వారి కార్యక్రమాలతోటి ప్రజాస్వామ్య బద్ధంగా దోషులను శిక్షించే వరకు పోరాడుతామని అన్నారు. దాడి చేసిన వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మర్డర్ కేసు మహిళా అరెస్ట్ పెట్టి వెంటనే బేసరతగా వారిని అరెస్టు చేయాలని. ఈ కార్యక్రమంలో మంతెన ప్రభాకర్, మేకల సాయికుమార్, అంజయ్య, ప్రసాద్, రాములు, ప్రభాకరరావు, మంతెన ప్రభాకర్, బాలకృష్ణ, రవి, నాగరాజు, మోహన్ రావు పాల్గొన్నారు.

# కలుపు మొక్కలనివారణపై శ్రద్ధవహించాలి

- అందుబాటులో ఉన్న కలుపు మందులు వాడుకోవాలి
- అంతరకృషి ద్వారా కలుపును నివారించవచ్చు
- మునిగేపల్లిలో పత్తి చేలను పరిశీలించిన ఏవో వాణి

**కూసుమంచి, జూన్ 18, (ప్రభాతవార్త) :**





కూసుమంచి మండలంలోని మునిగేపల్లి గ్రామంలో పత్తి పంటను బుధవారం మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంట ప్రస్తుతం 10 రోజుల నుండి 20 రోజుల దశలో ఉందని, ఈ దశలో అంతరకృషి ద్వారా కలుపును నివారించవచ్చని సూచించారు. అంతరకృషి చేయడానికి వీలు లేని చోట అందుబాటులో ఉన్న కలుపుమందులను వినియోగించి సమర్థవంతంగా కలుపును నివారించవచ్చని తెలియజేశారు. పత్తి చేలో గడ్డి జాతి కలుపు ఉన్నట్లయితే ఫినోక్సోప్రాప్ ఇథైల్ 300 మిల్లీలీటర్లు లేదా క్విజాలోఫాప్ ఇథైల్ 5 400 మిల్లీలీటర్లు ఎకరానికి చొప్పున పిచికారి చేయాలని సూచించారు. వెడల్పాకు కలుపు ఉన్నట్లయితే పైరితయోబాక్ సోడియం 1 250 మిల్లీలీటర్లు నీటికి కలిపి కలుపు మొక్కలు పూర్తిగా తడిచే విధంగా పిచికారి చేయాలి. ఒకవేళ గడ్డి జాతి, వెడల్పాకు కలుపు రెండూ ఉన్నట్లయితే పైరితయోబ్యాక్ సోడియం 6 , క్విజలోఫాప్ ఇథైల్ 4 ఎకరానికి 400 నుండి 500 మిల్లీమీటర్ల చొప్పున పిచికారి చేయాలి. అదేవిధంగా ప్రతి 20 రోజులకు ఒకసారి అంతరకృషి చేయడం వల్ల కలుపును సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. కలుపు మందులు వాడే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండే విధంగా చూసుకోవాలి. కలుపు నివారణ చేసిన అనంతరం ఎకరానికి 30 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్ ఎరువులను మొక్క మొదలు భాగానికి కొంచెం దూరంలో వేసినట్లయితే పత్తి మొక్కలు సమర్థవంతంగా ఉపయోగించుకుంటాయని తెలిపారు. అనంతరం దండెల వెంకటేశ్వర్లు అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో కొత్తగా మొక్కలు నాటిన ఆయిల్ పామ్ పంటను సందర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవీందర్ పాల్గొన్నారు.



# ఐడీవో కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 18 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ (డిప్యూ. డిఎం హెచ్ఓ) డాక్టర్ ఎస్. జయలక్ష్మి లక్ష్మీదేవిపల్లిలోని గట్టుమల్లులోని ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఐడిఓ) కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో ఎన్జీఓ నిర్వహించిన వివిధ ఆరోగ్య కార్యకలాపాలను, ముఖ్యంగా తల్లి, పిల్లల ఆరోగ్యం, పోషకాహార కార్యక్రమాలపై దృష్టి సారించి ఆమె సమీక్షించారు.సమాజంలో వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్య కార్యక్రమాల గురించి అవగాహన పెంచడంలో ఆరోగ్య విద్య యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. డాక్టర్ జయలక్ష్మి అల్ట్రాసౌండ్ స్కానింగ్ యూనిట్ పనితీరును కూడా తనిఖీ చేసి, సరైన రికార్డులను నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.అంతేకాకుండా, ప్రినేటల్ డయాగ్నస్టిక్ విధానాలలో సమ్మతి మరియు పారదర్శకతను నిర్ధారించడానికి, నియంత్రణ అవసరాలకు అనుగుణంగా, ఫారమ్ ఎఫ్ యొక్క సకాలంలో మరియు రోజువారీ ఆన్‌లైన్ సమర్పణను ఆమె పట్టుబట్టారు.ఈ పర్యటనలో డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎపిడెమియాలజిస్ట్ ఎండీ ఫైజ్మోహియుద్దీన్, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సలీమ్**

**అశ్వారావుపేట రూరల్, జూన్ 18 ప్రభాతవార్త:**



రానున్న అశ్వారావుపేట పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషిచేయాలని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలలో ఉన్న శాఖా కార్యదర్శులు వారి శాఖలలో పార్టీ సభ్యత్వాన్ని పెంచే విధంగా పని చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ వారి శాఖలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని, పరిష్కారం కానిపక్షంలో సిపిఐ పట్టణ కమిటీ దృష్టికి తీసుకురావాలనీ ఆయన అన్నారు. వచ్చే అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో మన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా మన అడుగులు ఉండాలని ఆయన అన్నారు. ఎలక్షన్స్ ఏ ఒక్కరి బాధ్యత కాదని ప్రతి కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడు బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎలక్షన్ సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త వహించాలని వీలైనంత స్థానాల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క కౌన్సిల్ సభ్యుడు ఐక్యమత్యంతో గొడవలు పడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి పనిచేయాలని అన్నారు. సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, ఎంతోమంది నాయకులు ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేసి అసువులు బాసారని. వారి స్ఫూర్తితో నూతన నాయకత్వం పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ఇన్చార్జి గన్నెనరామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్‌కాంత్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి పటాన్ జలాల్, చల్లా రమాదేవి, జోగిరాజు, జక్కం బలరాం, చీపుర్ల సత్యవతి, షేక్ రిజ్వానా, అనిల్, ముత్తు, గద్దా సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.




# మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- కాంప్లెక్స్ హెచ్‌ఎం హరిత**

**అశ్వారావుపేట టౌన్, జూన్ 18 ప్రభాతవార్త:**



మధ్యాహ్నభోజనాన్ని విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం అందించాలని వారానికి మూడు కోడిగుడ్లు వడ్డించాలని కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత పేర్కొన్నారు. బుధవారం అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్నభోజన వంట సహాయకులకు ఒక రోజు శిక్షణను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ వంట సమయంలో తగిన పరిశుభ్రత పాటించాలని యాప్రాన్, తల క్యాప్ లను వినియోగించాలని వంట చేసేచోట పరిశుభ్రంగా ఉండేలా చూడాలని. ప్రధానోపాధ్యాయులు వంట సహాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రత్యేక శిక్షణపొందిన వంట సహాయకురాలు నాగదుర్గ మాట్లాడుతూ కూరలు వండే విధానాన్ని, పోషక విలువలు కలిగిన కూరలకు తీసు కోవాల్సిన కొలతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు కార్యదర్శి బిసత్యనారాయణ, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా చెరువు కబ్జా..

**- ఆందోళనలో ఆయకట్టు, కింది గ్రామాల రైతులు**

**- జామాయిల్ తోట వేసిన కబ్జాదారుడు**

**- న్యాయం చేయాలంటూ రైతుల వేడుకోలు**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 18 - ప్రభాతవార్త:**





అది నిన్నమొన్నటి చెరువు కాదు... ఎన్నో ఏళ్లుగా ఆయకట్టు రైతులకు ఆదెరువుగా ఉన్న చెరువు. ఆయకట్టుతో పాటు కింది పొలాలకు కూడా అడపా దడపా సాగునీటిని అందించే కల్ప తరువు. అయితే ఆ చెరువును ఓ వ్యక్తి దర్జాగా కబ్జా చేసుకొని ఏకంగా జామాయిల్ ప్లాంటేషన్ వేసేశాడు. ఇది గమనించిన రైతులు అధికారులను వేడుకుంటున్నారు. తమకు న్యాయం చేయాలని, తమ చెరువు శిఖం భూమి మొత్తం ఆక్రమణకు గురైందని, తమ చెరువు ఎంత విస్తీర్ణంలో ఉందో అంత వెలికితీయాలని మండలంలోని బంగారుచెలక గ్రామానికి చెందిన ఆయకట్టు వేడుకుంటున్నారు.

**- ఆందోళనలో ఆయకట్టు, కింది గ్రామాల రైతులు**

మండలంలోని బంగారుచెలక గ్రామంలో సుమారు 20 ఎకరాల ఆయకట్టుతో పాటు కింది గ్రామాల రైతులకు కూడా సాగునీటిని అందిస్తున్న చెరువు సుమారు రెండెకరాల విస్తీర్ణంలో ఉండేది. అయితే శ్రీను అనే వ్యక్తి చెరువు పక్కన భూమిని కొనుగోలు చేశాడు. అయితే తన పొలాన్ని చదును చేయించే క్రమంలో చెరువులో కూడా మట్టిని తోలించి అంతా చదును చేసుకొని ఇదంతా తన భూమి అని రైతులకు చెప్పి దర్జాగా జామాయిల్ తోట వేసుకున్నాడు. అయితే ఆ చెరువు కబ్జాకు గురికాగా కేవలం ఆరెకరం విస్తీర్ణంలో మాత్రమే ఉంది. అయితే వర్షాకాలంలో ఈ చిన్న నీటి కుంటను తలపించే చెరువు నిండితే ఆయకట్టు రైతులకు నీళ్ల కూడా సరిగా సరిపడవని, చెరువును ఆక్రమించుకొని తమకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. భారీ వర్షాలకు వరదలు వస్తే చెరువు ఆ వరద నీటిని తట్టుకోలేక ఆనకట్ట కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, దీంతో పాటు కింది పొలాలు, ఊళ్లలోకి కూడా వరదనీరు వచ్చే ప్రమాదం ఉందని, అధికారులకు తమకు న్యాయం చేయాలంటూ రైతులు వేడుకుంటున్నారు.



ఈ విషయమై ఇరిగేషన్ డీఈ రాంబాబును వివరణ కోరగా... బంగారుచెలకలో పెర్క్యులేషన్ ట్యాంకు ఉందని, దానికి 20 ఎకరాలు ఆయకట్టు ఉంటుంది. రెవెన్యూ రికార్డుల్లో ఆ చెరువు విస్తీర్ణం అంతా ఉంటుంది. మేం చెక్ చేస్తాం. అన్ని పరిశీలించి రీస్టోర్ చేస్తాం. ఒకవేళ ఆక్రమణకు గురైతే వెంటనే ఆ చెరువు విస్తీర్ణం ఎంత మేరకు ఉంటుందో పరిశీలించి రైతులకు న్యాయం చేస్తాం.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

**- పాల్గొన్న సిఐ నాగరాజు**

**అశ్వారావుపేట రూరల్, జూన్ 18 ప్రభాతవార్త:**



మండల పరిధిలోనినందిపాడు ప్రభుత్వ పాఠశాలలో వాసవిక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం ప్లేట్లు, గ్లాసులు, నోట్‌పుస్తకాలు, బట్టలలు పంపిణీ చేశారు. వాసవిక్లబ్ జోన్ 2చెర్‌పర్సన్ శీమకుర్తి సుబ్బారావు తల్లిదండ్రుల జ్ఞాపకార్ధం ఏర్పాటు చేసిన వీటిని సిఐ నాగరాజు చేతుల మీదుగా 120 మంది విద్యార్థిని, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా వింటూ చక్కగా క్రమ శిక్షణతో చదువుకోవాలని అన్నారు. అదే విధంగా పాఠశాలలో వారికి అందుతున్న భోజనం గురించి తెలుసుకున్నారు. అనంతరం మద్యాహ్నభోజనాన్ని సిఐ పరిశీలించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థులకు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బాలగంగాధర్, ఉపాధ్యాయులు కృష్ణారావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడమే భూ భారతి లక్ష్యం..

**- తహశీల్దార్ గంటా ప్రతాప్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన చట్టంతో రైతుల బాధలు తీరుతాయని కరకగూడెం తహసిల్దార్ గంటా ప్రతాప్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బట్టుపల్లి గ్రామపంచాయతీలో రెవిన్యూ గ్రామసభలు నిర్వహించి గ్రామస్తుల వద్ద దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన భూభారతి చట్టంతో రైతులు ఎన్నో ఎల్లగా పడుతున్న ఇబ్బందులు తొలగి శ్వాసత పరిష్కారం దక్కుతుందని ఆయన అన్నారు. ప్రజలు తమకున్న సమస్యలను దరఖాస్తు రూపంలో అందించాలని ఆయన కోరారు. గ్రామాలలో భూ సమస్యకు పరిష్కరించే విధంగా గ్రామసభలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కలెక్టర్ ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు గ్రామ సభలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ సభలకు రైతులు పెద్ద ఎత్తున హాజరై తమకున్న భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ , జూనియర్ అసిస్టెంట్లు , తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది స్థానిక ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణంలో సామూహిక అక్షరాభ్యాసం

- పౌష్టికాహారం అందివ్వడమే అంగన్వాడీల లక్ష్యం
- చిన్నారుల భవిష్యత్తు కోసమే సుకన్య యోజన పథకం

కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త :

చిన్నారులకు పౌష్టికాహారం అందివ్వడంతోపాటు వారి ఆలనా పాలన చూసుకునే క్రమంలో అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని అంగన్వాడి సూపర్వైజర్ మాలతి అన్నారు. సింగరేణి మండలంగొల్లగూడెం అంగన్వాడి కేంద్రం ఒకటి రెండు కేంద్రాలు ఓసి మినీ, సెంటర్ల కు వచ్చే చిన్నారులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం కోట మైసమ్మ దేవస్థానం ప్రాంగణంలో గల సరస్వతీ తల్లి విగ్రహం ముందు పూజారి సాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య సంరక్షణతో పాటు పిల్లల ఎదుగుదల మానసిక పరిస్థితి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వారి భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు అంగన్వాడి సిబ్బంది పనిచేస్తున్నట్టు తెలిపారు. పిల్లలకు ఎల్కేజీ పుస్తకాలు గూర్చి వివరిస్తూనే ఆటపాటలతో సంబంధించిన కాల నిర్ణయ పట్టికను తెలిపారు. సమాజంలో ఆడ పిల్లలకు సమాన అవకాశాలు.. ఉద్యోగాలు.. ఉన్నతమైన చదువు అందించాలని.. భ్రూణ హత్యలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి. అందుకోసం భేటీ బచావో.. బేటీ పడావోఖ్ అనే నినాదాన్ని ముందుకు తెచ్చిందన్నారు. ఆ పథకం లోనే భాగంగా బాలికల కోసం కొత్తగా ఖసుకన్య సమృద్ధి యోజనఖ పథకాన్ని ప్రారంభించారన్నారు. అప్పుడే పుట్టిన శిశువు మొదలుకొని పదేళ్ల వయస్సు న్న ఆడపిల్ల తల్లిదండ్రులు అర్హులు.ఏ తపాలా శాఖలోనైనా సుకన్య



సమృద్ధి ఖాతా తెరవచ్చునిపదేళ్లలోపు బాలిక పేరుపై తల్లిదండ్రులు ప్రారంభించవచ్చన్నారు.ఒక బాలికపై ఒక్క ఖాతా మాత్రమే తెరిచే అవకాశం ఉందన్నారు.ఖాతాను తెరవడానికి బాలిక జనన ధ్రువీకరణ పత్రం, తండ్రి, లేదా సంరక్షకుడి చిరునామా, గుర్తింపు తెలియజేసే పత్రాలు తప్పని సరి. ఉండాలన్నారుఏ బాలికల పేరుతో ఖాతా ప్రారంభిస్తారో ఆమెకు సంబంధించిన రెండు పాస్పోర్టు సైజ్ ఫోటోలు ఇవ్వవలసి ఉంటుందన్నారు.తపాలా కార్యాలయంలో ఇచ్చే దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి, పైన తెలిపిన వివరాలు జతచేసి తపాలా కార్యాలయం పనివేళల్లో అందజేయాలన్నారు.రూ. 250/ చెల్లించి ఖాతాను తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సా ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు పంచాయతీ కార్యదర్శి నిరంజన్ అంగన్వాడీ టీచర్లు అరుణ రాంబాయి శ్వేత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ గౌస్ ఉద్దీన్

కారేపల్లి జూన్ 18 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఈ జాబితాను రూపొందించడంలో ఆంతర్యం ఏమిటని సింగరేణి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ అన్నారు. కారేపల్లి లో బుధవారం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇల్లు లేని వారికి, కిరాయి గృహాల్లో ఉన్న వారికి కాకుండా ఇందిరమ్మ కమిటీల పేరుతో సింగరేణి గ్రామపంచాయతీ వ్యాప్తంగా అర్హులకు కాకుండా, ఇందిరమ్మ కమిటీలు వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇల్లు మంజూరు చేస్తున్నారని అర్హులైన లబ్ధిదారులను పక్కన పెడుతున్నారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకి నాయకులు పైరవీలు జోరుగా జరుగుతున్నాయి. ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి మండలంలో అర్హులైన లబ్ధిదారులకే ఇండ్లు మంజూరు చేయాలని, వీటి ఎంపికలో పూర్తి పారదర్శకతను పాటించాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం

- వసతి గృహ సంక్షేమ అధికారి జె.వేణు

కామేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం ముచ్చర్ల పెద్యూల్డ్ కులముల బాలుర వసతి గృహంలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని వసతి గృహ సంక్షేమ అధికారి జె.వేణు బుధవారం తెలిపారు. 3వ,తరగతి నుండి 10వ,తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో విద్యనభ్యసించేందుకు విద్యార్థులు ప్రవేశం పొందాలని కోరారు.అడ్మిషన్ల విషయంలో ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని తెలిపారు.తరువాత ఎస్టి, బీసీ, ఓసి విద్యార్థులకు అవకాశం కల్పించడం జరుగుతుం దన్నారు.ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థులకు ప్రభుత్వం వసతి గృహంలో మెరుగైన నాణ్యమైన సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత విద్య,ఉచిత వసతి, నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుంద న్నారు.ప్రతి సంవత్సరం వసతి గృహంలో నూరు శాతం ఎస్ఎస్సి లో విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించి ఆదర్శంగా నిలుస్తున్నట్టు సంక్షేమ అధికారి వేణు ఈ సందర్భంగా వెల్లడించారు.

## నేడు కొమ్మినేపల్లిలో రెవెన్యూ సదస్సు

- తాసిల్దార్ సిహెచ్ సుధాకర్

కామేపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ బుధవారం తెలిపారు.కొండాయిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని కొమ్మినేపల్లి,రుక్కితండా, రాయిగూడెం,ఎంబి బంజర,బండిపాడు,కొండా యిగూడెం పరిధిలోని రైతులు భూ సమస్యలపై సదస్సులో దరఖాస్తు చేసుకొని రసీదును పొందాలని కోరారు.ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 5న రుక్కి తండాలో రెవిన్యూ సదస్సు ను నిర్వహించడం జరిగిందని తెలిపారు.కొండాయిగూడెం రెవిన్యూ పరిధిలోని గ్రామాల రైతుల విజ్ఞప్తి మేరకు కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రెవిన్యూ సదస్సు భూ సమస్యల పరిష్కారానికి వేదికగా నిలుస్తుందని అన్నారు.సదస్సు విజయ వంతం కోరుతూ ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ సుధాకర్ వెల్లడించారు.

## ప్రభుత్వం ఎరువుల కొరతపై తక్షణ చర్యలు తీసుకోవాలి: ఖాసీం

కొణిజర్ల జూన్ 18 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే ఎరువుల కొరత ముప్పుతిప్పలు పెడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సభ్యులు ఎస్.కె. ఖాసీం బుధవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఎరువుల కొరతను రైతులు తీవ్రంగా ఎదుర్కొన్నారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో పంటల సాగు మొదలవుతున్నా, అవసరమైన ఎరువులు సరిపడా అందుబాటులో లేవని రైతులు ఆందోళన చెందుతున్నారని గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎరువుల కొరత అధికంగా ఉండటంతో మార్క్ఫెడ్ ద్వారా సొసైటీలకు, ఆగ్రో సెంటర్ల కు ఎరువులు సరఫరా చేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని తెలిపారు. ప్రస్తుతానికి మార్క్ఫెడ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని మండలాల సహకార సొసైటీలు, ఆగ్రో సెంటర్లకు తగినంత యూరియా, డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ వంటి ఎరువుల సరఫరా చేస్తేనే రైతులు నిరాశ నుంచి బయటపడతారని, ముఖ్యంగా ఖరీఫ్ సీజన్లో ఎరువుల తక్కువ నిల్వలు రైతులకు తీవ్రమైన నష్టం కలిగించనున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎరువుల నిల్వలపై సమీక్ష నిర్వహించి మార్క్ఫెడ్ ద్వారా సరఫరాలను వేగవంతం చేయాలని, సొసైటీల స్థాయిలో స్టాక్లు పెంచి సొసైటీల ద్వారాఎరువులు సప్లై చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, నల్లబజారును అరికట్టేందుకు ప్రత్యేక గస్తీలను ఏర్పాటు చేసి సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బిల్లుపాడు, తల్లాడలో దరఖాస్తుల వెల్లువ

తల్లాడ, జూన్ 18, ప్రభాతవార్త:



భూ భారతి గ్రామసభల్లో భాగంగా బుధవారం రైతుల నుండి దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. తల్లాడలో 342, బిల్లుపాడులో 247 దరఖాస్తులు రాగా రెండు చోట్ల కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లుతో పాటు షామియానాలు ఏర్పాటు చేశారు. ఓ వైపు అర్జీలు పెట్టుకుంటూనే మరో వైపు సమస్యలను నివృత్తి చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. సురేష్కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్బాబు మాట్లాడుతూ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం పరిష్కారం కానుందని, రైతులు కూడా తమ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పించినట్లైతే ప్రభుత్వ నిబంధనల మేరకు విచారించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిష్కరించడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్యుఎంవి కృష్ణారావు, ఇంఛార్జి డిటి స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, కోలా వెంకటేశ్వర్లు, చిట్టెమ్మ, రహీమ్, మీర్జా జానీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు కుట్టుమిషన్ వితరణ

వైరా,జూన్18,ప్రభాతవార్త:




వైరా లయన్స్క్లబ్ వైభవం ఆధ్వర్యంలో వైరా లయన్స్క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, సరిత దంపతుల పెళ్లిరోజు వేడుకలు వైరా సాయి మందిరంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కాంపెల్లి శిరీషకు కుట్టుమిషన్ను సభ్యుల సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపఆ మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనోపాధి కోసం సహాయం చేయడంలో సభ్యులు ముందుకు రావాలని వారి కుటుంబ పోషణకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. పెళ్లిరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన శిరీషకు కుట్టుమిషన్ అందించడం మంచి సేవా కార్యక్రమమని అన్నారు. అనంతరం లయన్స్క్లబ్ సభ్యుల మధ్య పెనుగొండ ఉపేంద్రరావును ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టీ కోఆర్డినేటర్ వుప్పు శ్యామ్బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్రావు, లయన్స్క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఏడునూతల బుచ్చిరామారావు, లయన్స్క్లబ్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, కట్ల సురేష్, గద్దె నీరజ, తాటికొండ రాము, వాసవి క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, కార్యదర్శి గుండెల రవికుమార్, కోశాధికారి మైలవరపు శ్రీనివాసరావు, జిల్లా అధికారి గ్రంధి ప్రవీణ్కుమార్, మిట్టపల్లి రాఘవరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, అనుమోలు భాస్కర్రావు, కొంతం రాజారావు తదితరులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది

## - పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు



పెనుబల్లి, జూన్ 18, ప్రభాతవార్త:

సిపిఎం పార్టీ నిరంతరం పేద ప్రజల కోసం పనిచేసే పార్టీ అని సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అన్నారు. బుధవారం మండలపరిధిలోని బ్రహ్మాలకుంట గ్రామంలో పోడుసాగుదారుల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం పేదల కష్టాలపై పోరాటం నిర్వహిస్తూ పాలక పక్షా ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం నిర్వహించే పార్టీ సిపిఎం మాత్రమే అని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు. పోడు సాగుదారులకు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. పోడు సాగు చేసుకుంటున్నారైతులకు తక్షణమే బ్యాంకు రుణాలు ఇవ్వాలని, సబ్సిడీ విత్తనాలు ఇవ్వాలని, అగ్రికల్చర్ ఏవో కూడా పోడు సాగుదారులతో వ్యవసాయ ఉత్పత్తి రంగాలను పెంచే విధంగా జనరల్ బాడీ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు గిరిజనుల అభివృద్ధికి తోడ్పడాలని ఇబ్బందులకు గురి చేయకుండా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా పరిపాలన ఉన్నప్పటికీ ప్రజలకు ఎలాంటి మేలు చేయలేదని అన్నారు. బిజెపి ప్రభుత్వం కేవలం ప్రజల మధ్య విభజన తీసుకొస్తూ తన పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. రోజురోజుకీ నిత్యవసర ధరలు పెరిగిపోతున్నాయని ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం పెరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేసే నాయకులను దేశద్రోహులను ముద్రవేస్తూ నాయకులను జైలుకు పంపారని గుర్తు చేశారు. కార్మికులను పూర్తిగా వారి హక్కులను కాలరాసే విధంగా లేబర్ కోడ్ బిల్లును తీసుకొచ్చి కనీస వేతనాలు అమలు కార్మిక సంఘం పెట్టుకునే హక్కులను కాలరాస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తే దానిపైన కఠినమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమళ్ల చిరంజీవి, రాజినేని మంగమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పాపాయమ్మ, నల్లబోతుల భారతి, రోషమ్మ పుల్లమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు గణపతి, కృష్ణ , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ముగిసిన రెవిన్యూ సదస్సులు...

## - రైతుల నుంచి 2279 దరఖాస్తులు స్వీకరణ...




సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త :

గత ప్రభుత్వంలో ధరణి పోర్టల్ వల్ల రైతుల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ ధరణి పోర్టల్ నుంచి రైతుల్ని విముక్తి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రయోగాత్మంగా భూభారతి 2025 చట్టాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగింది. గత 10 సంవత్సరాల నుంచి రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని రాష్ట్రంలో ఈ భూభారతి 2025 చట్టాన్ని ప్రవేశపెట్టి ప్రయోగాత్మంగా ఈనెల మూడవ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది ద్వారా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. సత్తుపల్లి మండలంలో 24 రెవిన్యూ గ్రామాల్లో కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేంద్ర గౌడ్ పర్యవేక్షణలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దారు ఏ శివకుమార్ ఆధ్వర్యంలో 15 రోజులు పాటు రెండు టీములు కు లీడర్లుగా అధికారులు వ్యవహరించారు. రెవెన్యూ సదస్సులు మూడవ తేదీన రేగళ్లపాడు, కిష్టారం గ్రామాలతో ప్రారంభమై చివరి రోజు అయినా బుధవారం బేతుపల్లి అయ్య గారిపేట గ్రామాల్లో జరిగిన సదస్సులతో రెవెన్యూ సదస్సు లు దిగ్విజయంగా ముగిశాయి. ప్రతిరోజు సదస్సులో ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి 2025 చట్టంలో పొందుపరిచిన వివరాలను టీంలీడర్లు, తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దారులు, పున్నం సత్యనారాయణ, ఏ శివకుమార్ లు చదివి వినిపించి సభను ప్రారంభించడం జరిగింది. 24 రెవెన్యూ గ్రామాల్లో జరిగిన సదస్సులో రైతులు ఎదుర్కొంటున్న వివిధ రకాల భూ సమస్యల గురించి 2279 దరఖాస్తులు ఈ సదస్సులో అధికారులకు అందాయి. రెవెన్యూ సదస్సులు జరుగుతున్న కాకర్లపల్లి, తుంబూరు, గ్రామాల్లోఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు పాల్గొని ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి 2025 చట్టం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఆమె రైతులకు వివరించడం జరిగింది. గత బి ఆర్ ఎస్ పాలకులు కోటీశ్వరుల కోసం పెట్టిన ధరణి పోర్టల్ వల్ల ఎంతో మంది పేద రైతులు ఇబ్బంది పడుకుంటూ వచ్చారని ఆ పాపపు ధరణి నేటి ఇందిరమ్మ పాలనలో తుంగలోకి తొక్కి కొత్తగా భూభారత్ చట్టం రైతులు కోసం ప్రవేశపెట్టామని ఈ రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రైతుల కుచైతన్య పరిచారు. గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులకు రైతుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించిందని, రైతుల నుంచి సేకరించిన దరఖాస్తులను అన్నిటిని పరిశీలించి, మరల టీములు ఏర్పాటు చేసి రైతుల భూముల వద్దకు వారిచ్చిన దరఖాస్తులు ప్రకారం ప్రదేశం వద్దకు వెళ్లి పరిశీల నిమిత్తం పంపించి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని టీం లీడర్లు తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్లు, పున్నం సత్యనారాయణ శివకుమార్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఎస్.కె జానీమియా , హరి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ పార్కులో లక్షల స్వాహా...

## - నిద్రావస్థలో పారిశ్రామిక మౌలిక శాఖ...

సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త :

ఇండస్ట్రియల్ పార్కులో హరితవనం( మొక్కలు పెంపకం పేరుతో ) లక్షలు స్వాహా చేసిన తీరుపై పత్రికలు, రాజకీయ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు, ఆరోపణలు చేస్తున్నప్పటికీ సంబంధిత పారిశ్రామిక మౌలిక సదుపాయాలు సంస్థ శాఖ అధికారులు ఉలుకు పలుకు లేకుండా నిమ్మకు నీరే ఎత్తినట్టు వ్యవహరిస్తుండటం ఆ శాఖ నిద్రావస్థ నుంచి వీడటం లేదని ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ఆ శాఖ తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. మండలంలోని బుగ్గపాడు ఇండస్ట్రియల్ పార్కులో రెండు ఎకరాల విస్తీర్ణంలో పర్యావరణ పరిరక్షణ పేరుతో మొక్కల పెంచడం చుట్టూ సిమెంట్ పోల్ వేసి ఫెన్సింగ్ వేయటం ఐదు ఇంకుడు గుంటలు తవటం లాంటి పనులకు కేవలం రెండున్నర లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని కానీ ఇక్కడ కాంట్రాక్టర్ ఇంజనీరు కలిసి13.50 లక్షలు బిల్లు చేసి స్వాహా చేశారని అసలు అక్కడ చేసిన పని ఎంత ఖర్చు ఎంత అన్నది పరిశీలన చేసిన వాళ్ళు పత్రికల ద్వారా గోషిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు అవునా కాదా అనే విషయాన్ని కూడా చెప్పకుండా మోనంగా ఉండటాన్ని మోనమే అంగీకారంలాగా అర్థం చేసుకోవాల్సి వస్తుందని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఇక్కడ జరుగుతున్న పనులు పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు 200 కిలోమీటర్ల దూరంలో వరంగల్లో నివాసం ఉండటం, ఈ పనులు చేసిన కాంట్రాక్టర్ 300 కిలోమీటర్ల దూరంలో హైదరాబాదు నుండి రావడం వీరి మధ్య ఇంత వ్యత్యాసం తో ఈ పనులు ఏ విధంగా జరిగాయో ఇట్టే అర్థమవుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో జరిగిన ఈ పనులు విషయంపై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా కి బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జి మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఇప్పటికే ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ పేరుతో జరిగిన పనులు విషయంలో నాణ్యతప్రమాణాలకి విరుద్ధంగా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా చేశాడని, ఈ పనులకు ఇంజనీర్ సైతం వత్తాసు పలికాడని సమగ్రంగా విచారణ జరపాలని రాజకీయ పార్టీ నాయకులు ప్రజాస్వామ్యం వాదులు ఆ గ్రామ ప్రజలు లిఖితపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయటానికి సిద్ధమవుతున్నారు.



మొక్కలు లేని హరిత ప్రదేశం



పార్కులో తవ్విన ఇంకుడు గుంట




# మంత్రులు తుమ్మల, వివేక్లను, కలిసిన ఎమ్మెల్యే రాగమయి...

సత్తుపల్లి జూన్ 18 ప్రభాతవార్త :




సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, కల్లూరు, వ్యవసాయ మార్కెట్ యార్డులలో నూతనంగా విశ్రాంతిభవనాలని మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ సహకార జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కలిసి విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులోని సెక్రటేరియట్ లోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్లో బుధవారం కలుసుకొని విశ్రాంతి భవనాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే లిఖితపూర్వకంగా కోరడం జరిగింది. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల త్వరలో విశ్రాంతి భవనాలకు అనుమతులు ఇస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో నూతనంగా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ వెంకటస్వామి ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సెక్రటేరియట్ లోని బుధవారం మంత్రి చాంబర్లో కలుసుకొని శాలువాగప్పి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు.



# రామచంద్రరావు బంజర ప్రాథమికోన్నత పాఠశాల పునః ప్రారంభం

పెనుబల్లి, జూన్ 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రామచంద్రరావు బంజర ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం మండల అభివృద్ధి అధికారిణి డి. అన్నపూర్ణ, ఖమ్మం జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ రాజశేఖర్ పునః ప్రారంభించటం జరిగిందని మండల విద్యాశాఖాధికారి యస్. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళడం వలన ఈ పాఠశాలను మూతవేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో భాగంగా పది మంది విద్యార్థులను పాఠశాలకు పంపుటకు తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేసినందువల్ల ఈ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ఇంగ్లీష్ మీడియంలో అందజేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి విద్యార్థుల్లో జీవనైపుణ్యాలు అధికంగా వుంటాయని, అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం వుంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిణి డి. అన్నపూర్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యస్. నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు చిన్నస్వా, త్రిమూర్తి, శ్రీను, చిట్టిమోదుల కృష్ణయ, కాటిని నరిసింహారావు, విద్యార్థులు, సిఆపిలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో రైతులు అధిక దిగుబడులు సాధించాలి

- వ్యవసాయ భూములలో పంట వ్యర్థాలను తగలబెట్టవద్దు

- వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రవికుమార్ వెల్లడి



నేలకొండపల్లి జూన్ 18 ప్రభాతవార్త :

వ్యవసాయ భూములలో రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించి అధిక దిగుబడులను సాధించాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రవికుమార్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు ఏటుకూరి వెంకట రామారావు అధ్యక్షతన రైతు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రవికుమార్ మాట్లాడుతూ వ్యవసాయ భూముల్లో పంట వ్యర్థాలను రైతులు తగలబెట్టడం వలన భూమి లోని కోట్లాను కొద్ది సూక్ష్మజీవులు చనిపోతాయని దాని వలన పంటల్లో దిగుబడి తగ్గుతాయని ఆయన చెప్పారు. నూతన వంగడాలతో రైతులు సాగు చేయాలని ఆయన చెప్పారు. ఎరువులు క్రిమి సంహారము మందులను వాడకం తగ్గించాలని ఆయన చెప్పారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను తెలుసుకోవడానికి రైతులు తరచూ వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ సదస్సులో జిల్లా అగ్రికల్చర్ అధికారి ముత్యాలు, వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త చైతన్య, ఉద్యానాధికారి అనిత శ్రీ, కూసుమంచి వ్యవసాయ సంచాలకులు బి.సరిత, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ,నేలకొండపల్లి మండల ఏవో రాధ, మధుకాన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అప్పారావు, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, భువనేశ్వర్, భవాని, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి జివి రమణ గుప్తా, కోశాధికారి దండా రవీంద్రబాబు, క్యాంపు చైర్మన్ చావా గణపతి రావు, ప్రతినిధులు గేల్లా జగన్మోహన్ రావు, మచ్చ రఘుపతిరావు, వేల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లేనిన్, తెలగొర్ల లింగస్వామి, వల్లం చెట్ల భాస్కరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, భవనాసి దుర్గారావు, వాసం లక్ష్మయ్య, రాయల రమేష్, ఎర్ర సైదయ్య, దేవరశెట్టి లక్ష్మణరావు ,పచ్చ తిరుపతయ్య, భాస్కర్ రెడ్డి, మందడి వెంకటేశ్వర్లు, షేక్ అసిన్ సాహెబ్ ,రేలా నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేలకొండపల్లిలో దివ్యాంగుల తిరంగా ర్యాలీ




నేలకొండపల్లి జూన్ 18 ప్రభాతవార్త:

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయం సాధించేందుకు కృషిచేసిన భారతదేశ త్రివిధ దళాల సైనికుల సేవలకు సంఘీభావంగా భారత తెలంగాణ దివ్యాంగుల సేవా సమితి చైర్మన్ పివీ చలమయ్య నాయకత్వంలో పాలేరు నియోజకవర్గ స్థాయిలో దివ్యాంగులు బుధవారం నేలకొండపల్లి నందు తిరంగా ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించారు. స్థానిక సాయి బాలాజీ థియేటర్ నుండి ప్రారంభమైన దివ్యాంగుల తిరంగా ర్యాలీలో జాతీయ త్రివర్ణ పతాకాలను వాహనాల పై ధరించి గ్రామ వీధుల్లో వారు నినాదాలు చేస్తూ పి.ఎస్.ఆర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకు జై, జై జవాన్ , జై కిసాన్ , పాకిస్తాన్ ఖబర్దార్ అంటూ వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బీజేపీజిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్న రవికుమార్, తిరంగా ర్యాలీ కో కన్వీనర్ నకిరికంటి వీరభద్రం, నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోవిందరావు ఉపాధ్యక్షులు కొండా హర్ష నాయకులు పురాణం దివాకర్, శేషగిరి, గోపి, దివ్యాంగుల సంఘ నాయకులు బాకీ రామకృష్ణ, చిర్ర భిక్షం, మద్దెల గురు వీరన్న తేజావత్ వెంకట్, రఘునాధపాలెం, కూసుమంచి, తిరుమలయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్



నేలకొండపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:

ప్రభుత్వం 2024 మార్చి నుండి ఇప్పటివరకు పదవీ విరమణ చెందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం దారుణమని వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కొలికొండ అజయ్ బాబు పదవీ విరమణ సన్మాన సభలో ఆయన పాల్గొని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకపోవడం వల్ల రిటైర్మెంట్ ప్రణాళికలు దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 2024 నుండి రిటైర్ అయిన వారికి నేటి వరకు అమౌంట్ చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే చెల్లింపులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్ అయిన వారి స్థానంలో విద్యార్థుల విద్యాభ్యాసానికి నష్టం కలగకుండా వెంటనే ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులను నియమించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రిటైర్ అయిన ఉపాధ్యాయుల కలలు కల్లలు అవుతున్నాయని, ప్రభుత్వం అవలంబించే ఆర్థిక విధానాల వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అజయ్ బాబు 28 సంవత్సరాల సర్వీసులో ఆదర్శ ఉపాధ్యాయుడిగా పని చేశారని, ఎక్కడ పని చేసినా పిల్లలకు నాణ్యమైన విద్య అందించారని, ఒక మంచి సైన్స్ టీచర్ గా రాణించారని, పిల్లల అభిమానాన్ని చూరగొన్నారని, వీరు రిటైర్ కావటం టీఎస్ యుటిఎఫ్ సంఘానికి, విద్యారంగానికి నష్టదాయకమని వారి సేవలను కొనియాడారు. భవిష్యత్ కాలంలో వారి సేవలను సమాజానికి అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కట్టా.వద్మ, సంఘం నాయకులు అరవింద్ కుమార్, నేలకొండపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.జ్యోతి తొర్తి గురవయ్య, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ మిత్ర కార్మికులకు ప్రత్యేక దుస్తుల పంపిణీ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 18 - ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత ను పాటించేలా చెట్లను సంరక్షించేలా ప్రత్యేక కార్మికులను ప్రభుత్వం ఇటీవలే ఏర్పాటు చేసింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో వీరు పని చేస్తారు. స్వచ్ఛ మిత్రగా పేర్కొన్న వీరికి నేడు ప్రత్యేక నూతన దుస్తులను కొత్తగూడెం ఎంఈవో ప్రభుదయాళ్ అందజేశారు.




# సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరం

- నేలకొండపల్లి ఎంఇఓ బి.చలపతిరావు వెల్లడి

నేలకొండపల్లి జూన్ 18 ప్రభాతవార్త:





సంపూర్ణ ఆరోగ్యానికి యోగ ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరు తప్పని సరిగా యోగా నియమాలను పాటించాలని నేలకొండపల్లి ఎంఇఓ బి.చలపతిరావు వెల్లడించారు. ఈనెల 21వ తేదీన జరుగునున్న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం నేలకొండపల్లి నందు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో యోగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ యోగ ఆసనాల శిక్షణా కార్యక్రమును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిరమిడ్ జ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు, సభ్యులు రాజశేఖర్ , వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులను కాల్చి చంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

- శాంతి చర్చలు జరిపి, ఆపరేషన్ కంగారును నిలిపివేయాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాను ప్రసాద్ డిమాండ్

నేలకొండపల్లి, జూన్ 18 ప్రభాతవార్త:



మావోయిస్టులను కాల్చి చంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని కర్నాటి కృష్ణయ్య భవనం నందు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని ఆయన ఆరోపించారు. మావోయిస్టును అంతం చేయడం కాదు, వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన చెప్పారు. మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్ని కూడా చర్చిద్దాం అంటూ కేంద్రా ప్రభుత్వానికి లేఖలు రాశారని ఆయన గుర్తు చేశారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం మాత్రం తుపాకితోనే పరిష్కరిస్తామనడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదని, ఆదివాసులందరిది అని ఆయన తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న మావోయిస్టులను నిర్మూలించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంది అని ఆయన అన్నారు. అడవుల్లోని ఖనిజ సంపదను వనరులను కార్పొరేట్లకు దోచి పెట్టే ఆపరేషన్ కగారును వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు పాలపాటి అశోక్, కాశ బోయిన అయోధ్య, చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి ఆగ్రహం

## ఖమ్మంలో ఉండి సమీక్షకు డుమ్మా

నేనంటే లెక్క లేదా...ఇంచార్జ్ మంత్రిని ఆహ్వానించారా..? సమీక్ష సమావేశానికి నేనెందుకు హాజరవ్వాలి...పిలవని పేరంటానికి నేను రానంటూ పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం డిప్యూటీ సిఎం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఖమ్మం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు అనుదీప్ దూరిశెట్టి,జితేష్ త్రీపాటిల్,ఖమ్మం సీపీ సునీల్ దత్ తో కలిసి జిల్లా ఖమ్మం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఉమ్మడి జిల్లా స్థాయి అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ఆహ్వాన పత్రంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి పేరు ఉన్నప్పటికీ ఆయనకు ఆహ్వానం పంపడంలో అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించారు. దీంతో ఉదయం ఖమ్మం చేరుకున్న మంత్రి వాకిటి శ్రీహరి,డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తో కలిసి ఉభయ జిల్లాల కలెక్టర్లతో మంత్రులు భోకెలు అందుకుని,శావులువా లు కప్పించుకుని సమీక్ష సమావేశం కు హాజరవ్వకుండానే తిరిగి రాజధానికి వెళ్లిపోయారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

# నేనంటే లెక్కలేదా..

## పిలవని పేరంటానికి నేనెందుకు వస్తా...!



ఈసందర్భంగా మంత్రి వాకిటి తన ముఖ్య అనుచరుల వద్ద జిల్లా ఇంచార్జ్ మంత్రికి కూడా ఆహ్వానం పంపలేదని ఇంత నిరక్ష్యమ్లా ...అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష సమావేశం ఎంతో కీలకమైంది.ఇంచార్జ్ మంత్రిగా మొదటి సారి జిల్లాకు వచ్చిన వాకిటి కి చేదు అనుభవం ఎదురైంది.దింతో ఆయన చేసేదేమీ లేక డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసేందుకే ఖమ్మం వచ్చానని... త్వరలో జిల్లా కు చెందిన ముగ్గురు మంత్రులతో చర్చించి జిల్లా సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన తర్వాత తొలిసారి జిల్లాకు వచ్చినందున ఆయనకు అధికారులు కనీసం సమాచారం ఇవ్వకపోవడం జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. మొదట జిల్లాకు



ఇంచార్జ్ మంత్రిగా నియమించ బడిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మంత్రి వాకిటి విషయం లో కార్యకర్తల్లో కనీస స్పందన లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం అయినట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు.ఈసమీక్ష సమావేశం విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచే అంశంపైనా ...వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నందున రైతుల సమస్యలపై చర్చించడం...అలాగే ఈ సీజన్ లో కోటి మొక్కలు వనమహోత్సవం కార్యక్రమంలో పంపిణీ చేయాలని నిర్ణయించారు.మహిళల కు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం లో డిమాండ్ తగిన రీతిలో బస్సులు పెంచాలనే డిమాండ్ కూడా చర్చించారు.ఇలాంటి కీలకమైన సమావేశంలో మొదటిసారి పాల్గొంటేనే ఇంచార్జ్ జిల్లా మంత్రికి అవగాహన వస్తోంది.ఇలాంటి ముఖ్యమైన సమావేశానికి మంత్రికి ఆహ్వానం అందక పోవడం ఖమ్మం వచ్చి సమావేశంలో పాల్గొనకుండానే డిప్యూటీ సిఎం క్యాంపు ఆఫీస్ లో ఆయనను కలిసి వెళ్లిపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

# ఏమైపోతుందో అనుకున్న ఆర్టీసీని

# లాభాల బాట పట్టించాం

## ఊరికో బస్సు.. ఇంటికో దీపం నినాదంతో అభివృద్ధికి బాటలు

## మధిరలో రూ 10 కోట్లతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ


## నూతన బస్సుల కొనుగోలు, ఆర్టీసీ బస్టాండ్లు ఆధునికీకరణకు చర్యలు

## ఆర్టీసీ స్థలాలపై సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయండి

## హాజరైన డిప్యూటీ సీఎం, మంత్రి పొన్నం ప్రభాకర్

మధిర జూన్ 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వ కాలంలో ఉనికే ప్రశ్నార్థకంగా మారిన స్థితిలో ఉన్న ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లాభాల బాటలోకి తీసుకొచ్చామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మధిరలో రూ 10 కోట్ల అంచనా తో నూతనంగా అధునాతన బస్టాండ్ నిర్మాణానికి గాను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఆయన శంకుస్థాపన, 10 నూతన బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన గంటనుండే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ఊరుకో బస్సు ఇంటికో దీపం పేరిట రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసామని అన్నారు. కరెంటు లేని ఇల్లు ఉండదని ఇంటికో దీపం పేరుతో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు విరజిమ్మలనేది కాంగ్రెస్ ప్రభుత్వాల సిద్ధాంతం అన్నారు. నేటి వరకు ఈ విధానాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నాం అన్నారు. గత పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్నవారు ఆర్టీసీని నిరక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ తక్కువ ధరతో సామాన్యునికి రవాణా సౌకర్యం కల్పించే ఎర్ర బస్సును, ఆర్టీసీని నిలదొక్కుకునేలా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం అభినందించారు. జనాభాలో సగభాగమైన మహిళలను మహాలక్ష్మిలుగా గౌరవించుకునేందుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు.బ్యాటరీతో నడిచే 600 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చాం,



రాబోయే రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకుల నుంచి లింకేజీ ఇప్పించి, బస్సులు కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళలకు 186 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా 6,250 కోట్లు ఆర్థిక శాఖ ఆర్టీసీకి చెల్లించాల్సి ఉండగా ఇందులో ఇప్పటికే 6,210 కోట్ల రూపాయలు ఆర్టీసీకి చెల్లించామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బస్సులు, బస్టాండ్లు ఆధునికీకరణ జరుగుతున్నాయని తెలిపారు. అడిగిందే తడువుగా ఆర్టీసీ బోర్డులో ప్రవేశపెట్టి మధిర బస్టాండ్ ఆధునికరణకు పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కు మధిర నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. అత్యాధునిక వసతుల తో, నాణ్యతతో మధిర బస్టాండ్ పనులు త్వరితగతిన పూర్తి కావాలని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ సంస్థ భవనాలపై సోలార్ ఉత్పత్తికి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. రవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూగ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అన్నారు. గత పాలకుల హయాంలో నూతన బస్సు కొనకుండా ఆర్.టి.సి. ఆర్థికంగా చాలానష్టపోయిందని అన్నారు. ప్రతి నెల దాదాపు రూ.300 కోట్లు ఆర్టిసికి మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం చెల్లిస్తున్నదని అన్నారు. ఆర్టీసీలో నూతన బస్సులు కొనుగోలు చేయడమే కాకుండా బస్టాండ్ వంటి సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం అన్నారు. ఆర్టిసి కార్మికుల కృషి ఫలితంగా ప్రతిరోజు లక్షల మంది గమ్యస్థానం చేరుకుంటున్నారని, ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వీరిలో లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు. 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రస్తుతం రూ 10 కోట్లతోమధిర లో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు.అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కరీంనగర్ జోన్ ఆర్టిసి ఈడి పగిడిపల్లి సోలోమన్, ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఈడి చెరుకుపల్లి వెంకన్న, ఖమ్మం ఆర్ ఎం అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.